# సూర్య

www.suryaa.com

17వ వసంతంలోకి

గ్రేటర్ హైదరాబాద్

మంగళవారం 7 మే 2024 పేజీలు 10


# గాంధీ భవన్‌లో డిష్యుం...డిష్యుం

## కార్వాన్ నియోజకవర్గం కాంగ్రెస్ నేతల కొట్లాట



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ఃకాంగ్రెస్ పార్టీ ఐదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి వలీఉల్లా సమీర్ ఆధ్వర్యంలో సోమవారం గాంధీ భవన్‌లో నిర్వహించిన కో–ఆర్డినేటరి కమిటీ సమావేశంలో పార్టీ సీనియర్ నేతల సాక్షిగా కార్వాన్ నియోజకవర్గంకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు ఒకరినొకరు డిష్యుం...డిష్యుంకు దిగారు. అసలే ఈ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థికి మద్దతుగా ఇప్పటివరకు రాష్ట్ర రాజధానిలోనే ఉంటూ,హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పక్కనే ఉంటున్న సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో పోటా పోటీగా రాష్ట్ర మంత్రులు,ఏ.ఐ.సి.సి. నేతలు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుండగా, హైదరాబాద్ పార్లమెంట్ నియోజ కవర్గంవైపుమాత్రం అటు రాష్ట్ర మంత్రులుగాని, ఇటు పార్టీ ఆధీష్టానం సీనియర్ నేతలుగాని ఏమాత్రం ఎన్నికల ప్రచారంలో పాల్గొనకపోవడంతో, ఈ నియోజకవర్గంకు చెందిన ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపట్ల లేనిపోని అనుమానాలు తలెత్తుతున్నాయి. అధికార పార్టీ తరపున కాంగ్రెస్ పార్టీ తరపున ఏన్నికల బరిలో దించి,అభ్యర్థికి మద్ధతుగా ఏ ఒక్క రాష్ట్ర మంత్రిగాని ఏన్నికల ప్రచారం నిర్వహిం చకపోవడంతో స్థానిక ప్రజలు కాంగ్రెస్ పార్టీని తీవ్రంగా విమర్శిస్తున్నారు. అంతేగాక, ఈ నియోజ కవర్గంలో కాంగ్రెస్ పార్టీ తరపున ఏన్నికల బరిలో పోటీ చేస్తున్న అభ్యర్థికూడ ముస్లింయేతర బస్తీల్లోనే అధికంగా పాదయాత్రలు నిర్వహిస్తున్నట్లు, అంతేగాక, పార్టీ సీనియర్ క్యాడర్లనుకూడ పెద్దగా పట్టించుకోవడంలేదనే విమర్శలు ఆ పార్టీకి చెందిన పలువురు నేతలనుంచి తీవ్ర విమర్శలు వినవస్తున్నాయి. అయినా ప్రస్తుతం హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం సీటునుంచి గెలుపు,ఓటమిమీద దేశ వ్యాప్తంగా ప్రధానంగా చర్చా కొనసాగుతుండగా, స్వయంగా రాష్ట్రంలో అధికారంలోనున్న కాంగ్రెస్ పార్టీమాత్రం ఈ నియోజకవర్గంనుంచి ఏన్నికల్లో పోటీచేస్తున్న పార్టీ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం చేసేందుకు రాష్ట్ర మంత్రులు రాకపోవడంపట్ల స్థానిక ప్రజల్లో తీవ్ర అనుమానాలు రేకెత్తుతున్నాయి. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ ఆధీష్టానం ఏవిధంగా స్పందించి,పార్టీ అభ్యర్థికి మద్దతుగా ఏన్నికల ప్రచారం నిర్వహిస్తుందో ఏదురుచూడాలి.

## ఎంపీగా టి.పద్మారావును గెలిపించాలి : కేటీఆర్



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : సికింద్రాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గంలో ఎంపీగా టి.పద్మారావును గెలిపించాలని కోరుతూ రాంనగర్ చౌరస్తాలో జరిగిన కార్నర్ మీటింగ్‌కు భారీగా బీఆర్ఎస్ శ్రేణులు తరలి వచ్చారు. మాజీ మంత్రి కేటీఆర్ కోసం సాయంత్రం 5గం. లనుండి రాత్రి 9గం.లవరకు ఎదురుచూసారు కళాకారుల ఆటాపాటతో అలరించారు. రాత్రి. 9తర్వాత కేటీఆర్ విచ్చేసి పద్మారావు గెలుపుకోసం ప్రజలు మద్దతు తెలపాలని కోరారు.ఎంపీ అభ్యర్థి టి.పద్మారావు గౌడ్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, 'జైసింహ' అధినేత,బీఆర్ఎస్ యువనేత ముఠాజయసింహ, వి.శ్రీనివాస్‌రెడ్డి ,అన్ని డివిజన్ల నేతలు పాల్గొన్నారు. కరెంట్ కోతలున్నాయంటూ ప్రతీకాత్మకంగా నూనెదీపాల లాంతర్లతో మహిళలు ప్రదర్శన నిర్వహించారు. మంచి నీరు దొరకడం లేదంటూ ఖాళీ బిందలతో మహిళలు తరలివచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాయక ప్రజల వెతలను మహిళలు ప్రదర్శించారు. జైసింహ వాలెంటీర్లు సభ విజయవంతానికి విశేష సేవలను మరోసారి కేసీఆర్ ప్రభుత్వం రావాలంటూ కరెంట్ వెలుగులతో ప్రదర్శన ఇచ్చారు.బాగ్‌లింగంపల్లి బంజారా మహిళలు తమ ఆటపాటలతో అలరించారు. వీఎస్టీ నుండి రాంనగర్ వరకు, విద్యానగర్ నుండి రాంనగర్ వరకు , భోలక్‌పూర్ నుండి రాంనగర్ చౌరస్తా వరకు గులాబీమయం అయ్యింది.ఇసుకేస్తే రాలనంత జనం తరలి వచ్చారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో హస్తం ప్రభంజనం ఖాయం



జీడిమెట్ల మేజర్ న్యూస్ : పార్లమెంట్ ఎన్నికల్లో హస్తం ప్రభంజనం ఖాయమని, పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో అత్యధిక స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలుచుకోనుందని ఎంపీ అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో చంద్రగిరి నగర్, జగద్గిరిగుట్ట బస్టాప్, భగత్ సింగ్ నగర్, పద్మ నగర్ రింగ్ రోడ్, సుభాష్ నగర్ లాస్ట్ బస్టాప్, సంజయ్ గాంధీ నగర్‌లలో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ సమావేశాల్లో మిగతా 2లో

# ప్రతి ఒక్కరూ ఓటింగ్‌లో భాగస్వాములు కావాలి



## రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్

హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు.సోమవారం హైదరాబాద్ గన్ ఫౌండ్రీ లోని ఆల్ సెయింట్స్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం ను సందర్శించి స్ట్రాంగ్ రూమ్, డేటా ఎంట్రీ, పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ, రిజిస్టర్ లను ఆయన పరిశీలించారు. ఇప్పటివరకు ఎంతమంది ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ వేశారని జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ... ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగుల కోసం వారు ఇచ్చిన ఆప్షన్ ప్రకారం పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో మే 3 నుండి 8 వరకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. పోలింగ్ స్టేషన్ల వారీగా ఈవిఎం రాండమైజేషన్ జరిగిందని, బ్యాలెట్ కమిషనింగ్ ప్రక్రియ మొదలు అయిందన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో కనీస వసతులు త్రాగునీరు, షేడ్స్, మెడికల్ బృాఎందాలు, షామియాన, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఏర్పాటు చేయాలి జిల్లా ఎన్నికల అధికారులకు ఆదేశించడం జరిగిందని, ఎండ తీవ్రత ఎక్కువ ఉండే అవకాశం ఉన్న నేపథ్యంలో మిగతా 2లో

సూర్య

మంగళవారం
7 మే 2024

# రాజకీయ పునరావాసం కోసం పోటీ చేస్తున్నారు తప్ప ప్రజా సంక్షేమం కోసం కాదు : ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డి



జీడిమెట్ల మేజర్ న్యూస్ : బిజెపి, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులకు అసలు ఇక్కడ ఓటు హక్కే లేదని వీరు రాజకీయ వునరావాసం కోసం మల్కాజ్గిరిలో పోటీ చేస్తున్నారు తప్పా ప్రజా సంక్షేమం కోసం కాదని ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డి అన్నారు. సోమవారం 129 - సూరారం డివిజన్ షాపూర్ నగర్ లోని ఎం.జె.గార్డెన్స్ నందు నిర్వహించిన ముస్లిం మైనారిటీ సోదరుల ఆత్మీయ సమ్మేళనానికి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డి, ఎమ్మెల్యే కేపీ.వివేకానందలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సంధర్బంగా ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డి మాట్లాడుతూ షాది ముబారక్, లక్ష రూపాయల ఆర్థిక సహాయం వంటి సంక్షేమ పథకాలతో ముస్లిం మైనారిటీ సోదరుల అభ్యున్నతి, సంక్షేమం కోసం పనిచేసిన ఏకైక పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని అన్నారు. కానీ నేటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సంక్షేమం అనే ముచ్చటే మరిచారన్నారు. అనంతరం ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ సంక్షేమం అంటే బిఆర్ఎస్, బిఆర్ఎస్ అంటేనే సంక్షేమం అనే విధంగా పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో షాది ముబారక్, లక్ష రూపాయల ఆర్థిక సహాయం, విదేశీ విద్య వంటి పథకాలను ప్రవేశపెట్టామని, కానీ నేటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఆరు గ్యారెంటీల అమలుకు గ్యారెంటీ లేదని, అసలు ఐదేళ్లు ఈ ప్రభుత్వం ఉంటుంది అనడానికే గ్యారెంటీ లేదన్నారు. రెండు ఎంపీ స్థానాలతో ప్రారంభమై పార్లమెంట్లో కొట్లాడి తెలంగాణ సాధించుకున్నామని, మే 13న జరిగే ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థులు పార్లమెంట్లో 12 మంది ఉంటే మన హక్కులు, మనకు రావాల్సిన బడ్జెట్ ను సాధించుకోలేమా...? అని ప్రశ్నించారు. అంతేకాక జూన్ 2వ తేదీతో హైదరాబాద్ ఉమ్మడి రాజధాని అనేదానికి ముగింపు ఉంటుందని, పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నుంచి ఎంపీలను గెలిపించుకుంటే బిజెపి ప్రభుత్వం చేసే కేంద్రపాలిత ప్రాంతం అనే కుట్రను తిప్పి కొట్టవచ్చున్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో మల్కాజ్గిరి పార్లమెంట్ స్థానం నుంచి బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని, కుత్బుల్లాపూర్ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే కేపీ వివేకానందని గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ విజయ శేఖర్ గౌడ్, కుత్బుల్లాపూర్ నియోజక వర్గానికి చెందిన ముస్లిం మైనారిటీ నాయకులు, సోదరులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనాలను దొంగిలించిన ఇద్దరు నిందితులను అరెస్టు చేసిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ఃకమీషనర్ ఆఫ్ టాస్క్‌ఫోర్స్ ,సౌత్-ఈస్ట్ జోన్ టీమ్‌లు సంయుక్తంగా చాంద్రాయణ్‌గుట్ట పోలీసు సిబ్బంది సహకారంతో ద్విచక్రవాహాలను దొంగిలించిన ఇద్దరు నిందితులను పట్టుకుని,వారివద్దనుంచి 14మేరకు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి సోమవారం బషీర్‌బాగ్‌లోని పాత పోలీస్ కమీషనరేట్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించారు. బార్కాస్ నవీల్ కాలనీలోని జిలానీ మజీద్‌కు చెందిన షమ్స్ బిలాల్ (26),మాసబ్‌ట్యాంక్‌కు చెందిన రసూరి సుకేశ్వర్ (23)లుకల్సి జల్సాలకోసం ద్విచక్రవాహనాలను చాకచక్యంగా తస్కరించి,తప్పించుకుని తిరుగుతున్నారని, వీరిద్దరుకల్సి గ్రేటర్‌లోని మూడు పోలీస్ కమీషనరేట్ పరిధిల్లోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏకంగా 14 టూ వీలర్ వాహనాలను తస్కరించి తప్పించుకుని తిరుగుతున్నారని,బాధితులు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు తమ పోలీసులు రంగంలోకి, ఇద్దరు నిందితులను చాకచక్యంగా పట్టుకుని,వారివద్దనుంచి 14 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని నగర సి.పి. కొత్తకోట శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ దాడి కేసులో సౌత్ ఈస్ట్ జోన్ డి.సి.పి. డి. జానకి,టాస్క్‌ఫోర్స్ డి.సి.పి.ఎస్.రాశ్మి పెరుమల్, అదనపు డి.సి.పి. అందె శ్రీనివాసులు, సౌత్ జోన్ అదనపు డి.సి.పి. టి. స్వామి, చాంద్రాయణ్‌గుట్ట డివిజన్ ఏ.సి.పి. మనోజ్‌కుమార్, ఇన్‌స్పెక్టర్ డి. వెంకట్‌రెడ్డి, కె. గురునాథ్, డి.ఐ. సత్యనారాయణ, ఎస్.ఐ.లు కె. కవిఉద్దీన్,పి. సాయిరామ్,పి.సి.లు నయీమ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని కాపాడుకోవాలంటే రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేయాలి

### రంజిత్ రెడ్డికి మద్దతుగా శేరిలింగంపల్లి డివిజన్‌లో జగదీశ్వర్ గౌడ్ ఎన్నికల ప్రచారం



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : కాంగ్రెస్ వచ్చిన 100 రోజుల్లోనే ఇచ్చిన 6 గ్యారంటీలో ఐదు గ్యారంటీలు అమలు చేసిందనీ శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ అన్నారు.సోమవారం శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని ఆదిత్య నగర్ కాలనీ ఆయన పార్టీ శ్రేణులతో కలిసి ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాంచ్ న్యాయ్ ద్వారా రైతులకు, మహిళలకు, యువకులకు, శ్రామికులకు సమగ్ర న్యాయం అందుతుందని రాహుల్ గాంధీ ప్రధానిగా డాక్టర్ రంజిత్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.కేంద్రంలో పది సంవత్సరాల బిజెపి పాలనలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని,రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి అనే మాట పక్కకు పెట్టిందని,శేరిలింగంపల్లిలో కేంద్ర ప్రభుత్వంచే ముడిపడి ఉన్న ఎన్నో సమస్యలు పరిష్కరించలేదని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు,డివిజన్ నాయకులు,ఆదిత్య నగర్ కాంగ్రెస్ కార్యకర్తలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటింగ్‌లో భాగస్వాములు కావాలి



**మొదటిపేజీ తరువాయి...** ఓటరు ఎవ్వరికీ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కోరినట్లు ఆయన పేర్కొన్నారు. ఆదివారం వరకు హోమ్ ఓటింగ్ 50 శాతం కంటే ఎక్కువ గా పూర్తయిందని తెలిపారు. ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తప్పకుండా ఇంటి నుండి ఓటు వేసేందుకు ముందుకు రావాలని సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ మాట్లాడుతూ... జిల్లాలో పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో హైదరాబాద్, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం లో కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికల సందర్భంగా ఫెసిలిటేషన్ సెంటర్ ను ఏర్పాటు చేసినట్లు అదే విధంగా హోమ్ ఓటింగ్ ప్రక్రియ కూడా కొనసాగుతుందని, ఇప్పటి వరకు రెండు పార్లమెంట్ నియోజకవర్గాలతో పాటుగా కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నిక పోస్టల్ బ్యాలెట్ వినియోగిచుకుంట్లు తెలిపారు. హోమ్ ఓటింగ్ లో ఆదివారం నాటికి 571 ఓటర్ల కు గానూ 479 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు అని జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ వివరించారు.జిల్లాలో ఓటింగ్ శాతం పెంచడానికి స్వీప్ కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించేందుకు విశేష కృషి చేస్తున్నామని అన్నారు.ఎన్నికల రోజు ప్రతి ఒక్కరూ ఓటు వేసేందుకు పోలింగ్ స్టేషన్ లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. ఓటు ప్రజాస్వామ్యం మనుగడ కు వారి వారి బాధ్యతను గుర్తు చేస్తుందని జిల్లా ఎన్నికల అధికారి అన్నారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సిపి కొత్తకోట శ్రీనివాసరెడ్డి, హైదరాబాద్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో హస్తం ప్రభంజనం ఖాయం



**మొదటిపేజీ తరువాయి...** మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, నియోజకవర్గ ఇంఛార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డిలతో కలిసి పాల్గొని మల్కాజ్ గిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ఎవరెన్ని కుట్రలు చేసినా గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేస్తామన్నారు. మల్కాజ్గిరి ప్రాంత అభివృద్ధికి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని ప్రజలను కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపుమేరకు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఓటర్లను అభ్యర్తించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కూన శ్రీనివాస్ గౌడ్, టిపిసిసి ప్రధాన కార్యదర్శులు కందాడి జోత్స్నా శివారెడ్డి, సొంతి రెడ్డి వున్నారెడ్డి, మాజీ జెడ్పి వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు దమ్మని శ్రవణ్ కుమార్, బండి శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి, ఓరుగంటి కృష్ణా గౌడ్, బొడ్డు వెంకటేశ్వర్ రావ్, గడ్డం రాజేందర్ రెడ్డి, దుర్గా రావ్, ఆర్.లక్ష్మి, పాల కృష్ణ, వెంకటేష్, బొబ్బ రంగారావు, గుంజ శ్రీనివాస్, సుబ్బారెడ్డి, లాయక్, సంజీవ రెడ్డి, గణేష్, శివకుమార్, పండరి, రహ్మతుల్లా, శ్రీధర్ రెడ్డి, రాధాకృష్ణ, జాకీర్, బేకు శ్రీనివాస్, బాలప్ప, కూన రఘు గౌడ్, మోతె శ్రీనివాస్ యాదవ్, జహంగీర్ భాయ్, రషీద్ బేగ్, చాంద్ పాషా, వెంకట్, మంజులకర్, కుమ్మరి శంకర్, కృష్ణ యాదవ్, ఏటీఎం నర్సింగ్ రావ్, సుశాంత్, పద్మ, పూలమ్మ, తులసి తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల బిజెపితోనే అభివృద్ధి : రవికుమార్ యాదవ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, చేవెళ్ల ఒక్క బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని శేరిలింగంపల్లి నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే మారబోయిన రవికుమార్ యాదవ్ అన్నారు. హైదర్ నగర్ డివిజన్ కృష్ణవేణి నగర్, కాలనీలో చేవెళ్లే పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలువు కోసం రవికుమార్ యాదవ్ గడపగడపకు తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సందర్భంగా రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రజల నుంచి మంచి స్పందన ఉందని తప్పకుండా మోడీ చర్మిష్మ తోటి కొండా విశ్వేశ్వర్ రెడ్డి రెండు లక్షల పైచిలక మెజారిటీతో గెలుస్తారని తెలియజేశారు. ప్రజలతో మమేకమైన రవి కుమార్ యాదవ్ ఇల్లు తిరుగుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకుని కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలువు తోటి మనకున్న సమస్యలన్నీ తీర్చే విధంగా ఆ దిశగా కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామరాజు, సీతారామరాజు , అరుణ్ కుమార్ , జ్యోతి, సైదమ్మ నవీన్ గౌడ్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి, కాంగ్రెస్‌లకు ఓటుతో బుద్ధి చెప్పాలి

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, బిజెపి కాంగ్రెస్ లకు ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు.సోమవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు, మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ తో కలసి మూసాపేట్ డివిజన్ లో పి.ఆర్ .నగర్ పార్క్ నందు ముఖ్య నాయకులతో మల్కాజిగిరి బిఆర్ఎస్ పార్టీ యంపి. అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డి గారి గెలుపు కొరకు వాకర్స్ తో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో మూసాపేట్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, సి.హెచ్.సత్యనారాయణ, ఎన్.సత్యం, రాజ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.సమస్యలపై బోయిన్పల్లి లో పర్యటన కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు ఓల్డ్ బోయినపల్లి లో నాలా పొంగి వరదకు ముప్పు అవుతుందని స్థానికలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోమవారం పరిశీలన చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇదివరకే ఈ నాలా కొరకు 30 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేశామని తెలిపారు. ఎలక్షన్ అయిన వెంటనే పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.

## క్రైస్తవ ఆత్మీయ సమ్మేళనం



సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి దానం నాగేందర్‌గెలుపు కోసం ముషీరాబాద్‌లో కాంగ్రెస్ విస్తృతంగా ప్రచారం చేస్తుంది.ముషీరాబాద్ క్రైస్తవ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలోపాల్గొన్నారు. సీఎస్ఐ వెస్లీ చర్చి గ్రౌండ్,ముషీరాబాద్‌లో ఈ సమావేశం జరిగింది. వాయిస్ ఆఫ్ క్రిస్టియన్ కమ్యూనిటీ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసింది.కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి దానం నాగేందర్ ,రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.కాంగ్రెస్ ను గెలిపించాలని కోరారు.

## బీజేపీ యువ సమ్మేళనం...





సికింద్రాబాద్ నియోజకవర్గం యువసమ్మేళనం ముషీరాబాద్‌లో జరిగింది. ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి,సికింద్రాబాద్ బీజేపీ లోక్‌సభ అభ్యర్థి జి.కిషన్‌రెడ్డి,,రాజ్యసభ సభ్యుడు డా.కే.లక్ష్మణ్‌లు హాజరయ్యారు. బీజేపీని గెలిపించాలని కోరారు–ముషీరాబాద్,మేజర్‌న్యూస్

## వయోలిన్ వాద్య కచేరి..



ముషీరాబాద్/రవీంద్ర భారతి మేజర్ న్యూస్ :కళారత్నడాక్టర్. అశోక్ జీ.గుర్జాలే వయోలిన్ వాద్య విద్వాంసులు.125 మంది బాలలు యువతీ యువకుల చే వయోలిన్ వాద్య కచేరి నిర్వహించారు.బంగారు తెలంగాణ వ్యవస్థాపకులు విక్కీ మాస్టర్ ఈ కార్య క్రమాన్ని రవీంద్ర భారతిలో నిర్వహించారు.డాక్టర్.మామిడి హరికృష్ణ ముఖ్య అతిధిగా హాజరయ్యారు.

### రంజిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిస్తే శేరిలింగంపల్లిలో మరింత అభివృద్ధి జరుగుతుంది : రంజిత్ రెడ్డి సతీమణి సీత, పిసిసి ప్రతినిధి సత్యంరావు



మియాపూర్,మేజర్ న్యూస్ : రాహుల్ గాంధీ ప్రధాని అయితే కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ అమలవుతాయని చేవెళ్ళ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ రంజిత్ రెడ్డి సతీమణి సీత రంజిత్ రెడ్డి అన్నారు. సోమవారం ఆమె చందానగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో రంజిత్ రెడ్డికి మద్దతుగా పిసిసి ప్రతినిధి సత్యంరావుతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొన్నటి వరకు అధికారంలో వున్న బీఆర్ఎస్ ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువు అని అబద్దాలు చెప్తోందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను సమర్థవంతంగా ప్రజలకు అందిస్తుందన్నారు.ఆరోగ్య శ్రీ తోపాటు మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, రూ.500వందలకే గ్యాస్, 200 యూనిట్ల ఉచిత కరెంట్, త్వరలోనే రుణమాఫీ చేయబోతుందన్నారు. ఈకార్యక్రమంలో చేవెళ్లపార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ రంజిత్ రెడ్డి సతీమణి సీత రంజిత్ రెడ్డి శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్ ల తో పాటు గా స్టేట్ మైనారిటీ వైస్ చైర్మన్ జమీర్, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ ప్రెసిడెంట్ ఇలియాస్ షరీఫ్, యువ నాయకులు జెరిపేట్ రాజు, చందానగర్ డివిజన్ ప్రెసిడెంట్ ఆలీ, సునీత, ప్రభాకర్ రెడ్డి, అయ్యాజ్ అహ్మద్, హరికిషన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజన్, సోషల్ మీడియా కన్వీనర్ కవి రాజ్ తలారి, ఉరిటి వెంకట్రావు, శేఖర్ రెడ్డి, పృథ్వీ రాజ్ రెడ్డీ, ఖాజా, మేరాజ్, నందు యాదవ్, షఫీ, శాంత పార్వతి తన్విర్ సంగీత లు డివిజన్ స్థాయి నాయకులు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు ప్రచారంలో పెద్దఎత్తున ప్రచారం లో పాల్గొన్నారు.

## కాసానిని భారీ మెజారిటీతో గెలిపించండి

### శేరిలింగంపల్లి డివిజన్‌లో కార్పొరేటర్ రాగం ఇంటింటి ప్రచారం



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఓటర్లను కోరారు.సోమవారం శేరిలింగంపల్లి డివిజన్ లోగల తారానగర్, లింగంపల్లి విలేజ్, బృందావనం కాలనీ మరియు రామయ్య నగర్ కాలనీలో ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా గత ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాయంలో తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల కోసం రైతుబంధు, రైతుబీమా పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. అదేవిధంగా మహిళల అభ్యున్నతికి ఎంతో కృషి చేసినట్లు పేర్కొన్నారు, షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి తదితర పథకాలను ప్రవేశపెట్టారన్నారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి డివిజన్ అధ్యక్షులు, గౌరవ అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, శేరిలింగంపల్లి విలేజ్ డెవలప్మెంట్ కమిటీ ప్రెసిడెంట్, వార్డు మెంబర్లు, బస్తీ కమిటీ అధ్యక్షులు, యువ నాయకులు, మహిళా నాయకురాళ్లు, బూత్ కమిటీ ఇన్చార్జిలు, బూత్ కమిటీ మెంబర్లు, కాలనీ అసోసియేషన్ అనుబంధ సంఘాల ప్రతినిధులు, శ్రేయోభిలాషులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రాంగ్ రూట్‌లో డ్రైవింగ్

### వాహనదారులపై కేసు నమోదు చేసిన మియాపూర్ ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ ప్రశాంత్



మియాపూర్,మేజర్ న్యూస్ : రాంగ్ రూట్ లో వాహనాలు నడువుతున్న వాహన దారులపై ట్రాఫిక్ పోలీసులు నజర్ పెట్టారు.సోమవారం మియాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జి.ప్రశాంత్ ఆద్వర్యంలో బాచుపల్లి ఎల్ అండ్ ఓ పోలీస్ స్టేషన్ పరిధిలోని వి ఎన్ఆర్ కాలేజీ వద్ద,అదేవిదంగా మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు వద్ద రాంగ్ రూట్ లో వచ్చేవారిని 12 మందిని గుర్తించి వారిపై కేసు నమోదు చేశారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో స్పెషల్ డ్రైవ్ లో ఎస్ఐ లు సుభాష్, మల్లేశ్వర్, నవీన్ కుమార్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ ప్రశాంత్ మాట్లాడుతూ రాంగ్ సైడ్ డ్రైవింగ్ మంచిది కాదని, ప్రమాదకరంగా, నిర్లక్షంగా వాహనాలు నడిపి, సరైన మార్గంలో వాహనాలు నడిపే వారికి అసౌకర్యం కలిగించవద్దని వాహనదారులను హెచ్చరించారు.

## వాటర్ వినియోగదారులు తాగునీటిని పొదుపుగా వాడుకోవాలి : జి.ఎం. ఎం. జాన్ షరీఫ్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జల మండలి రెడ్‌హిల్స్ డివిజన్ –04 పరిధిలోని జియాగూడ,గన్‌ఫౌండ్రి, రెడ్‌హిల్స్ లో లెవెల్,హిందీనగర్, గౌలిగ వాడ ,అల్లా బండ్ , గోడేకిఖబర్,రెడ్‌హిల్స్ హై లెవల్,సుల్తాన్‌బజార్ సెక్షన్ పరిధిలోగల జల మండలి వినియోగదారులు తాగునీటిని ఏమాత్రం వృధాగా వదలవద్దని, తాగునీటిని అందరు పొదుపుగా వాడుకోవల్సిన అవసరం ఎంతో ఉందని జల మండలి రెడ్‌హిల్స్ డివిజన్ –04 జనరల్ మేనేజర్ ఎం. జాన్ షరీఫ్ కోరారు. మండుతున్న ఏండల నేపథ్యంలో భూమి లోపల భూగర్భ జలాలు తగ్గుముఖం పట్టాయని,వినియోగదారులుకూడ బోర్లద్వారా నీళ్లు పూర్తి స్థాయిలో లభించకపోవడంతో వారు ఇబ్బందులకు గురిఅవుతున్నారని ఆయన చెప్పారు. తమ కార్యాలయ సిబ్బంది తాగునీళ్ళను వదిలినప్పుడు, వినియోగదారులు తాగునీటిని వాడడంకంటే,అధికంగా వృధా చేస్తున్నారని,దీనివల్ల ఎంతో మంది తాగునీటికి నోచుకోవడంలేదని ఆయన పేర్కొన్నారు. తాగునీటి బిల్లులనుకూడ వినియోగదారులు సక్రమంగా జల మండలి బోర్డుకు చెల్లించాలని,పెండింగ్ బిల్లులు పూర్తిగా చెల్లిస్తే, ఆ బిల్లులోనున్న పెనాల్టీని కొంతమేరకు తగ్గిస్తామని,ఈ అవకాశాన్ని వినియోగదారులందరు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని జి.ఎం. జాన్ షరీఫ్ తాగునీటి వినియోగదారులను కోరారు. తాగునీటి సరఫరాలో ఏదైన సమస్యలు,ఇబ్బందులు కలిగితే, టోల్ ఫ్రీ నెం. 155313 అనే నెంబర్‌ను సంప్రదించాలని ఆయన చెప్పారు.

## ముద్దగౌని సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన యువత



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబీఆర్ఎస్ పార్టీ విద్యార్ధి విభాగం ఎల్బీనగర్ నియోజకవర్గం మాజీ అధ్యక్షులు ఉద్యమకారుడు, లింగోజిగూడ వార్డ్‌కమిటి సభ్యుడు పోలగోని సాయి యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం పలువురు యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టి పిసిసి ప్రచార కమిటి చైర్మన్ మదు యాష్కి గౌడ్, ఎల్బీనగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్ సమక్షంలో పార్టీలో చేరిన యువతకు వారు కండువాలు కప్పి ఆహ్వానించారు. చేరిన వారిలో నాగేశ్వర్, శ్రీను, మల్లేష్, మురళి, బిట్టు, అవినాష్, శశిధర్, ఆంజనేయులు, రవి, శ్రీకాంత్, అనిల్, మమత, ఉమా, జహంగీర్, నజియా, సమీరా, రాధియా, సంజీవ, సుజాత, వెంకట్‌లక్ష్మి, కిరణ్, సంతోష్, రాజేష్, సందీప్‌లు ఉన్నారు.

## ఎల్బీనగర్‌లో కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమీక్షా సమావేశం

### మార్గనిర్దేశం చేసిన ఎన్నికల ఇన్‌చార్జ్, లోక్ సభ సభ్యురాలు జ్యోతిమణి



వనస్థలిపురం, మేజర్ న్యూస్ః రాహుల్‌గాంధీని ప్రధానిని చేయాలి అంటే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అంతా కష్టపడి పని చేయాలని, దక్షిణాది రాష్ట్రాల నుంచి మిత్ర పక్షాలతో కాకుండా సొంతంగానే 60 స్థానాలు గెలుపొందాల్సిన అవసరం ఉందని మల్కాజ్‌గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్‌ఛార్జ్, లోక్ సభ సభ్యురాలు జ్యోతమణి సెన్నిమలై పేర్కొన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ ముఖ్య నేతలు, డివిజన్ ఇన్‌చార్జ్‌లు, కార్పోరేటర్లు, మాజీ కార్పోరేటర్లు, డివిజన్ పార్టీ అధ్యక్షులు, అడ్వైజరీ కమిటి ప్రతినిధులతో జ్యోతి మణి, క్యాంపెయిన్ కమిటి చైర్మన్ మధు యాష్కి గౌడ్‌తోకలిసి సమీక్షా సమావేశాన్ని సోమవారం ఎల్బీనగర్ లోని పార్టీ కార్యాలయం లో నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిమణి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఐదు న్యాయ గ్యారెంటీలను ప్రజల్లోకి విస్త్రతంగా తీసుకెళ్లాలన్నారు. గ్యారెంటీ కార్డును ప్రతి ఇంటికి అందించి, తిరిగి రిసీప్టును తీసుకోవాలన్నారు. ప్రతి పోలింగ్ బూత్ కు ఐదుగురు మహిళలు, ఐదుగురు యువకులతో కమిటి వేయాలన్నారు. మధు యాష్కి గౌడ్ మాట్లాడుతూ మల్కాజ్‌గిరిలో కాంగ్రెస్ గెలవడం ఎంతో ప్రాధాన్యత తో కూడుకున్నదన్నారు. ఎల్బీనగర్ నుంచి భారీ మెజార్టీ అందించాల్సిన అవసురం ఉందన్నారు. ఈ సందర్భంగా జ్యోతిమణి, మధు యాష్కి గౌడ్ ల సమక్షంలో పలువురు పార్టీలో చేరారు.

# అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

## రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌:సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతితో పాటు వారి సంక్షేమం కోసం పని చేసేది కేవలం కాంగ్రెస్‌పార్టీ యేనని తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి అన్నారు. అందులో భాగంగా ఆర్య వైశ్యులకు కార్పోరేషన్ ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తెలంగాణ ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్య వైశ్య సమ్మేళనం కార్యక్రమానికి మల్‌రెడ్డి రాంరెడ్డి, ముద్దగౌని లక్ష్మీనారాయణ, దర్పల్లి రాజశేఖర్‌రెడ్డిలు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం నిధులతో కూడిన ఆర్య వైశ్య కార్పోరేషన్ ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతగా రాష్ట్ర వ్యాప్తంగా ఆర్య వైశ్యులను ఏకం చేసి సంపూర్ణంగా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. మల్కాజ్‌గిరిలో కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి పట్నం సునీతమహేందర్‌రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించడానికి తామంతా కృషి చేస్తున్నామన్నారు. మల్‌రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ పదేళ్ల నుంచి కార్పోరేషన్ ఏర్పాటు చేయకుండా గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్య వైశ్యులను మోసంచేసిందన్నారు. కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని పలుమార్లు ఆంధోళనలు చేసినా పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటు చేశారని, తనకు చిన్నప్పటి నుంచి ఆర్య వైశ్యులతో అవినాభావ సంభందం ఉందన్నారు. ప్రతి ఆర్య వైశ్యుడికి తమ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఆర్య వైశ్యులు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వెంకటేశం, మాజీ కార్పోరేటర్ ముద్రబోయిన శ్రీనివాస్, నల్ల రఘుమారెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు పన్యాల జైపాల్‌రెడ్డి, మెరుగు రమేష్‌రెడ్డి, కిరణ్‌కుమార్, రమాకాంత్, కొత్త రవికుమార్, ఉప్పల శ్రీను, వెంకటేష్, అలంపల్లి శ్రీనివాస్, శివాజీ పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ బీజేపీ అభ్యర్థి కిషన్ రెడ్డి గెలుపు ఖాయం

## -రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్




సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి గంగాపురం కిషన్ రెడ్డి గెలుపు ఖాయమని, ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ కోసం నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. సోమవారం వారాసిగూడా బీజేపీ కార్యాలయంలో జరిగిన కోర్ కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో అన్ని బూత్ కమిటీ సభ్యులు ఆయా ప్రాంతాల్లో పర్యటించి ఇంటింటికి వెళ్లి గత పది సంవత్సరాల్లో ప్రధానమంత్రి నరేంద్రమోడీ చేసి అభివృద్ధిని పేద ప్రజలకు వివరించాలన్నారు. బీజేపీ హయాంలో భారతదేశం అభివృద్ధి చెందింది అన్నారు. నరేంద్రమోడీ చేసిన అభివృద్ధే ఈనాడు మరల బీజేపీని గెలిపిస్తుందన్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ సభ్యుడిగా, కేంద్రమంత్రిగా కిషన్ రెడ్డి సికింద్రాబాద్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దారన్నారు. కిషన్ రెడ్డి గెలుపు ఖాయమని, మెజార్టీ కోసం నాయకులు కార్యకర్తలు పనిచేయాలని అన్నారు. కమలం గుర్తుకు ఓటు వేసి బీజేపీ ని గెలిపించాలని ప్రజలకు చూపించాలన్నారు. ఈ నెల పదవ తేదీన నగరంలో తలపెట్టిన ప్రధానమంత్రి నరేంద్రమోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాజస్థాన్ బీకనీర్ శాసనసభ్యుడు తారాచంద్ సరస్వతి, మహంకాళి సికింద్రాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, రాష్ట్ర కార్యవరగ సభ్యుడు పి. రవి ప్రసాద్ గౌడ్, కన్వీనర్ కందాడి నాగేశ్వర రెడ్డి, మాజీ మేయర్ బండ కార్తీక రెడ్డి, ఉపాధ్యక్షుడు రాచమల్ల కృష్ణమూర్తి, డివిజన్ అధ్యక్షులు హన్మంత్ ముదిరాజ్, అంబాల రాజేశ్వరరావు, నాయకులు గణేష్ ముదిరాజ్, పోచయ్య, రాము వర్మ, శ్రీధర్, సేతు మహేష్, దత్తు, సతీష్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీగా గెలిపించండి.. మీలో ఒక్కడిగా ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : మల్కాజిగిరి స్వతంత్ర అభ్యర్థి వైష్ణవి ప్రసాద్



ఎల్ బి నగర్, మేజర్ న్యూస్ ;తనకు ఎలాంటి హై కమాండ్ నాయకులు లేరని ప్రజలే తనకు హైకమాండ్ అని, తనను మల్కాజిగిరి ఎంపీగా గెలిపిస్తే మీలో ఒక్కడిగా ఈ ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మల్కాజిగిరి స్వతంత్ర అభ్యర్థి పెండ్యాల శేషసాయి వరప్రసాద్ (వైష్ణవీ ప్రసాద్) అన్నారు. సోమవారం ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని కొత్తపేట డివిజన్ మోహనగర్ లోని శ్రీబాలాజీ నగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వైష్ణవీ ప్రసాద్ కు ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైష్ణవీ ప్రసాద్కు కాలనీ వాసులు ఘన స్వాగతం పలికారు. ఆనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక కాలనీ వాసుల సహకారంతో పార్లమెంట్ ఎన్నికలో పోటి చేసే స్థాయికి ఎదిగానని తెలిపారు. మన పరిధిలో ప్రజా ప్రతినిధులు గెలిచిన నాయకుల వద్దకు వెళితే సమస్యల చెప్పుకునే సమయం కూడా ఇవ్వడం లేదని అన్నారు. కోసం వారి వద్ద వెళితే కనీసం మనల్నీ పట్టించుకోవడం లేదని అన్నారు. మీ నిత్యం అందుబాటులో ఉండే.. మీదగ్గర ఉండే తనను ఎంపీ గెలిపిస్తే నిరంతరం మీలో ఒక్కడిగా ఉండి సమస్యల పరిష్కారం కోసం కృాఎషి చేస్తానని తెలిపారు. ప్రజా సంకల్పంతో మాల్కాజిగిరిని అభివృాఎద్ధి పథంలో ముందు ఉంచే అందుకు నిరంతరం కృాఎషి చేస్తాననితెలిపారు. ప్రతి ఇంటికీ సంక్షేమం, పేదల కోసం, ప్రగతి కోసం పనిచేస్తానని ఆయన తెలిపారు. బ్రహ్మశ్రీ సుభాష్ పత్రిక ఆశీస్సులతో పిరమిడ్ పార్టీ బలపరచిన తన వూట్ గుర్తు ఓటు వేసి గెలిపించాలని కోరాడు. ఈసందర్భంగా శ్రీ బాలాజీ కాలనీ సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ వైష్ణవీ ప్రసాద్ కాలనీ వచ్చి దగ్గర నుండి కాలనీ అభివృాఎద్ధి కోసం ఎంతో నిధులు కేటాయించి సహకారం చేశాడని తెలిపారు. నిరంతరం సేవ కార్యక్రమాలు నిర్వహించే వైష్ణవీ ప్రసాద్ కు కాలనీ వాసులు అందరూ ఐక్యంగా ఉండి గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. మన ప్రాంతం నుండి మోజార్టి ఇవ్వాలని తీర్మానం చేశారు. ఈ సందర్భంగా వైష్ణవి ప్రసాద్ కు కాలనీ వాసులు పెద్దవిత్తన సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలోశ్రీ బాలాజీ కాలనీ వాసులు గోపాల కిషన్ రావు, కుమార స్వామి అరవింద్, శ్రీనివాస్, సుబ్రహ్మణ్యం, లక్ష్మణరావు వివిధ కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఖైరతాబాద్ జోన్‌లో స్పోర్ట్స్ క్విజ్ నిర్వహణ

## విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన జిహెచ్ఎంసి స్పోర్ట్స్ డైరెక్టర్ ఆదిలక్ష్మి



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):జిహెచ్ఎంసి సమ్మర్ కోచింగ్ క్యాంప్-2024 లో భాగంగా సోమవారం ఖైరతాబాద్ జోన్ లో వివిధ క్రీడలకు సంబంధించిన స్పోర్ట్స్ క్విజ్ నిర్వహించారు. స్పోర్ట్స్ క్విజ్ లో ఖైరతాబాద్ జోన్ లోని ఐదు సర్కిళ్లకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు.విజేతలు వీరే... బాస్కెట్ బాల్ గేమ్ లో హర్షిత్ లాభి, కనుష్క అగర్వాల్ ప్రథమ స్థానం లో నిలువగా, రిశ్నల్, లెహర్ లు 3వ స్థానంలో నిలిచారు.క్రికెట్ లో సూరజ్, ఆయుష్ లు ద్వితీయ స్థానంలో నిలిచారు.విజేతలకు జిహెచ్ఎంసి స్పోర్ట్స్ డైరెక్టర్ శ్రీమతి ఆదిలక్ష్మి బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో గేమ్స్ ఇన్స్పెక్టర్ మాధవి లత, కోచ్ లు, విద్యార్థులు, విజేతలు, తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో నమో ఎగైన్ 2024 ప్రచారం

## ఆప్యాయంగా పలకరిస్తూ అభివృద్ధి విశేషాలను వివరిస్తున్న వాలంటీర్లు



సోమాజిగూడ/మేజర్ న్యూస్:గత పదేళ్లుగా దేశంలో సుస్థిర పాలన అందిస్తున్న నరేంద్ర మోడీ మరోసారి ప్రధాని కావాలంటూ నమో 2024 పేరిట నగరవ్యాప్తంగా విస్తృాఎత ప్రచారం నిర్వహిస్తున్నారు. లోక్ సభ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో వేల సంఖ్యలో ఉన్న మా వాలంటీర్లు ఇప్పుడు మరింతమందికి చేరువ అవుతున్నట్లు స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ అరుల్ రాజ్ తెలిపారు. ఇందులో భాగంగానే సోమవారం పంజాగుట్ట ఖైరతాబాద్, బేగంపేట, బంజరహిల్స్, సికింద్రాబాద్ సనత్ నగర్ తదితర ప్రాంతాలలో ప్రచారం నిర్వహించారు. ప్రధానంగా సికింద్రాబాద్ పార్లమెంట్ పై తమ సంస్థ ప్రత్యేక దృాఎష్టి సారించి వేలాది మందితో స్వచ్ఛందంగా ప్రచారం నిర్వహిస్తుందని చెప్పారు. వాలంటీర్లు గడపగడపకు వెళ్లి ఆప్యాయంగా పలకరిస్తూ మరోసారి మోడీని గెలిపించాలని కోరుతున్నారు. ప్రస్తుతం దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలకు పరిష్కారం చూపగల సత్తా ఉన్న ఒకే ఒక నాయకుడు మోడీ అని వారికి వివరిస్తున్నారు. 2047 నాటికి స్వాతంత్రం సిద్ధించి 100 ఏళ్లు పూర్తి అయ్యేనాటికి దేశాన్ని అన్ని రంగాలలో ప్రపంచంలోనే మొదటి వరుసలో నిలిపే లక్ష్యంతో ముందుకు వెళ్తున్న నాయకుల వెంట నడవాలని కోరుతున్నారు. కిషన్ రెడ్డి ఎంపీ అయినప్పటి నుంచి నేటి వరకు రాష్ట్రానికి తీసుకొచ్చిన నిధులు నియోజకవర్గాల్లో ఖర్చయిన నిధుల వివరాలను వివరిస్తూ రూపొందించిన రిపోర్ట్ టు పీపుల్ అనే బుక్ లెట్ ను పంచుతున్నారు. ప్రతిపక్షాల చేస్తున్న అబద్ధపు ప్రచారాల నమ్మొద్దని వివరిస్తున్నారు. ప్రచారంలో అశోక్ నాయక్, శ్రీనివాస్, గిరిధర్ శ్యాంసుందర్ కిషోర్ బాబు, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బేగంబజార్ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన

## బి.ఆర్.ఎస్.హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి గ డ్డం శ్రీనివాస్ యాదవ్



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ, మేజర్‌న్యూస్‌: బి.ఆర్.ఎస్.హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్ సోమవారం గోషామహల్ నియోజకవర్గం బేగంబజార్ డివిజన్‌లోని జెంగ్లీ విఠోబా దేవాలయం, ఉస్మాన్ షాహీ, ఆశోక్ బజార్, ముక్తార్ గంజ్, సంతోషిమాతా దేవాలయం, దాల్ మండి, సిద్ది అంబర్‌బజార్, ఫీల్‌ఖానా, బస్తీల్లో ఇంటింటికివెళ్ళి ఓటర్లను కల్సి ఏన్నికల ప్రచారం నిర్వహించి,వచ్చే ఏన్నికల్లో కారు గుర్తుకే ఓటువేసి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. మాజీ సి.ఎం. కె.సి.ఆర్. ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పూర్తిగా అందాలంటే, మ రోసారి బి.ఆర్.ఎస్. పార్టీకే ఓటువేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్య క్రమ ంలో పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# చేవెళ్ల గడ్డపై మూడోసారి హ్యాట్రిక్‌గా బిఆర్ఎస్ జెండా ఎగురవేస్తాం

## ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలువు మద్దతుకై ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ ఫేస్ 1 కాలనీ వాసుల తో జరిగిన ఆత్మీయ సమావేశంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు తో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఆల్విన్ కాలనీ ఫేస్ 1 కాలనీ వాసులు చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గారికి పూర్తి మద్దతు తెలియచేయడం చాలా గొప్ప విషయం అని అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో బిఆర్ఎస్ పార్టీ గెలుస్తూ వస్తుందని, ఈ సారి కూడా పార్టీ అభ్యర్థిని గెలిపించి కేసీఆర్ కి కానుకగా ఇస్తామన్నారు.పార్టీ రెండు సార్లు అవకాశం ఇచ్చిన ఇద్దరు నేతలు ఇప్పుడు ఇతర పార్టీల నుండి పోటీ చేస్తున్నారని ఆ ఇద్దరిని ఓడించటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ప్రజల నుండి వ్యతిరేకత ఎదుర్కొంటుందని అన్నారు.కేసీఆర్ ప్రజలు ఇప్పుడు గుర్తు చేసుకుంటున్నారని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తామన్న ఆరు గ్యారెంటీలను ఏ ఒక్క గ్యారెంటీ అమలు చేయలేదని ప్రజలకు వివరిస్తూ, మోసం చేసే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయొద్దని అన్నారు. ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటూ, కాపాడుకుంటూ వచ్చిన పార్టీ మన బీఆర్ఎస్ పార్టీ అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేశారు.బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిత్యవసర సరుకులు, గ్యాస్ ధరలను పెంచి సామాన్యుల బ్రతుకులపై గుది బండగా మారిందని, మత రాజకీయాలు చేసి ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడం తప్పా ఈ రాష్ట్రానికి చేసింది ఏమీ లేదు అని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. కాసాని జ్ఞానేశ్వర్ అత్యధిక భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయం అని ఈ విజయం ను తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కానుకగా ఇస్తామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డ్ మెంబర్లు, ఏరియా కమిటీ మెంబర్లు, బస్తి కమిటీ మెంబర్లు, ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ , బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భక్తులకు ఇబ్బందులు కలగకుండా బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి : చైర్మన్ సోమ సురేష్



ఎల్ బి నగర్, మేజర్ న్యూస్ ;ఆర్కే పురం లోని అష్టలక్ష్మి దేవాలయం 28 వ బ్రహ్మోత్సవాలకు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అష్టలక్ష్మి దేవాలయ చైర్మన్ సోమ సురేష్ అన్నారు. సోమవారం దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...ఈ నెల9 వ తేది నుండి 15 తేది వరకు బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా, తిరుమల తిరుపతి దేవస్థానంలో జరిగే విధంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత సంవత్సరం దాదాపు బ్రహ్మోత్సవాల సమయంలో లక్ష మంది భక్తులు అమ్మవారి దర్శనం చేసుకున్నారని, ఈ బ్రహ్మోత్సవాలకు లక్షకు పైగా భక్తులు వస్తారని అంచనా వేసినట్లు తెలిపారు. సౌకర్యాల విషయంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకున్నామని, అన్న ప్రసాదం, మంచినీరు, మజ్జిగ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దాదావు 350 మంది వాలంటీర్లు సేవలందించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. మాడవీధులలో కళాకారుల మధ్య వాహన సేవలు ఉంటాయని అన్నారు. పదవ తేదీన గరుడ ప్రసాదము ఇవ్వడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గంప జగన్, కోశాధికారి అయిత అంజయ్య, వైస్ చైర్మన్ నాగమల శ్రవణ్ కుమార్, మాజీ చైర్మన్ మేడం సుధాకర్ గుప్త, బ్రహ్మోత్సవ కన్వీనర్ బొగరవు రవీందర్, కమిటీ సభ్యులు చిలుక ఉపేందర్ రెడ్డి, దాచేపల్లి శ్రీనివాస్,గౌరిశెట్టి అరుణ్ కుమార్ తదితరలు పాల్గొన్నారు.

# గీతం సంస్కృతిని సుసంపన్నం చేయండి

## ఏస్ అవార్డుల ప్రదానోత్సవంలో క్యాంపస్ లైఫ్ డీన్ బాల్ కుమార్ పిలుపు




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం హైదరాబాద్ ప్రాంగణ సంస్కృతిని సుసంపన్నం చేయడంలో విద్యార్థులు, విద్యార్థి బృంద సభ్యుల విశిష్ట సహకారాన్ని గీతం క్యాంపస్ బెస్ట్ డీన్ డాక్టర్ బాల్ కుమార్ గురునాథ్ మూర్తి బహుదా ప్రశంసించారు. ఆ దిశగా మిగిలిన విద్యార్థులు కూడా సాగాలని పిలుపునిచ్చారు. పాఠ్యేతర కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని, విశేష సేవలు అందించిన విద్యార్థులు, విద్యార్థి బృందాలను గీతమ్ లోని డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ లెఫ్ట్ సోమవారం 'ఏస్. అవార్డులు – 2024'లతో సత్కరించింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బాల్ కుమార్ స్టూడెంట్ లెఫ్ట్ డైరెక్టర్ డాక్టర్ రీమా చౌదరితో కలిసి ఏస్ ఆకార్డులను ప్రధానం చేశారు. వివిధ ఆవార్డు కేటగిరీలలో దాదావు 800 పెగా దరఖాస్తులు తమకు అందాయని, అందులో అత్యుత్తమమైన వాటిని ఎంపికచేసి సత్కరిస్తున్నట్లు వారు తెలియజేశారు. పాఠ్యేతర కార్యకలాపాల పరివర్తన ప్రభావాన్ని ఈ సందర్భంగా వారు నొక్కి చెప్పారు. ఈ ఆవార్డు కోసం నామినేట్ అయిన వారిని, అవార్డు గ్రహీతలను వారు అభినందించారు. ఈ వేడుకలో కళాకృతికి అత్యంత చురుకైన విద్యార్థి క్లబ్, బెస్ట్ మార్కెటింగ్ అండ్ సోషల్ మీడియా క్యాంపెయిన్, ఈ యేటి అత్యుత్తము స్టూడెంట్ లైఫ్ క్లబ్ అవార్డులను ఇచ్చి సత్కరించారు. అలాగే కోగన్ కి బెస్ట్ ఎగ్జిక్యూటివ్ బోర్డు, పయనీర్స్ క్లబ్ కు డాక్యుమెంటేషన్లో ఎక్సలెన్స్ అవార్డు, ప్రీతిక శివకుమార్ కు ఆల్ రౌండర్ ఆఫ్ ది ఇయర్, ఆదిత్య వర్ధన రావ్ కు అత్యుత్తము అచీవర్ ఆఫ్ ది ఇయర్, గీతం మోడల్ యునైటెడ్ నేషన్స్ (జీఎంయూఎన్)కు అత్యంత ఇష్టమైన స్టూడెంట్ లెఫ్ట్ అవార్డు, ఇలా పలు కేటగిరీలలో ఆవార్డులు ఇచ్చి సత్కరించారు.

ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులందరినీ అలరించాయి. గీతం ప్రాంగణంలో నిర్వహించిన వివిధ కార్యకలాపాల సమాహారంగా ఓ వీడియోను ప్రదర్శించారు. తొలుత, డైరెక్టరే ట్ ఆఫ్ స్టూడెంట్ లైఫ్ అసిస్టెంట్ డైరెక్టర్ జియో సిరిల్ పొడిపర వార్షిక నివేదికను సమర్పించగా, చివరగా సీనియర్ మేనేజర్ సియాలి బసు వందన సమర్పణ చేశారు.రాహుల్ మండల్, వికాస్ సమన్వయంతో సాగిన ఏస్ ఆవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం అంతా చప్పట్లతో మార్మోగి






, అవార్డ్ గ్రహీతలను ప్రశంసించి, మరింత ప్రోత్సహించేలా సాగింది. ఏస్ అవార్డులు గీతం హైదరాబాద్ ప్రాంగణంలోని విద్యార్థుల అసాధారణ ప్రతిభ, అంకితభావాన్ని ఎత్తి చూసేలా, చక్కటి వ్యక్తులను రూపొందించడంలో పాఠ్యే తర కార్యకలాపాల ప్రాముఖ్యతను నొక్కి చెప్పేలా సాగింది.

# ఆటో డ్రైవర్లను మోసం చేసిన కాంగ్రెస్ : కొండా





హైదరాబాద్, మేజర్ న్యూస్ : రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆటో డ్రైవర్లను మోసం చేసిందని, వారి బతుకులను రోడ్డు పాలు చేసిందని ఆరోపించారు చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. సోమవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ లోని వైఎన్ఆర్ గార్డెన్స్ లో భారతీయ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆటో డ్రైవర్లు, లైట్ వెయిట్ మోటార్ వెహికల్ డ్రైవర్లతో ఆయన సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్ల కోసం ప్రతినెల జీవన భృూఎతి కల్పిస్తామని చెప్పి మాట తప్పిందని ఆరోపించారు. ఆటో డ్రైవర్లను రోడ్డు పాలు చేసిన కాంగ్రెస్ పార్టీకి సార్వత్రిక ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. తాను చేవెళ్లలో ఎంపీగా విజయం సాధించడం, దేశంలో మూడోసారి భారతీయ జనతా పార్టీ నేతృఎత్వంలో నరేంద్ర మోడీ ప్రధానమంత్రి కావడం తథ్యమని అన్నారు. చేవెళ్లలో కానీ ఎంపీగా గెలవగానే ఆటో డ్రైవర్లకు స్వయంగా ఆటోలు కొనుక్కోవడానికి లోన్లు కల్పించడంతోపాటు అర్హులందరికీ ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా సొంత ఇంటికి పంపిస్తానని కొండా విశ్వేశ్వర్ రెడ్డి హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం మొత్తం స్కాముల్లతో నిండిపోయిందని ఆ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ బిజెపిని ఎదుర్కోలేక కేరళకు పారిపోయాడని కొండా విశ్వేశ్వర్ రెడ్డి విమర్శించారు.ఈ సమావేశంలో రంగారెడ్డి జిల్లాకు సంబంధించిన భారతీయ మజ్దూర్ యూనియన్ ముఖ్య నాయకులు, సభ్యులు, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేసవిలో క్యాన్సర్ రోగులు జాగ్రత్తగా ఉండాలి

### కిమ్స్ హాస్పిటల్ , సీనియర్ మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ కృప బజాజ్




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : మండుతున్న ఎండల నేపథ్యంలో కీమోథెరపీ, రేడియో థెరపీ తీసుకుంటున్న క్యాన్సర్ రోగులు తగు జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉందని కిమ్స్ హాస్పిటల్, సీనియర్ మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ కృా ఎపా బజాజ్ పేర్కొన్నారు. ఈ చికిత్సల వలన రోగులలో వాంతులు, విరోచనాలు ,ఆహారం నీరుసరిగా తీసుకోలేకపోవడం వంటి దుష్ప్రభావాలు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ ఎండల వలన శరీరంలో నీరు తగ్గడంతో లవణాలను కోల్పోయే అవకాశం ఎక్కువనీ, ఈ విధానం వృఎద్ధుల్లో ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ ప్రభావం కిడ్నీలపై పడి అవి పాడయ్యే అవకాశం ఉందన్నారు. కనుక నీరు, లవణాలు తగ్గకుండా తగిన మోతాదులో కొబ్బరినీరు, నీరు ,మజ్జిగలో ఉప్పు వేసుకొని తాగాలని సూచించారు. ఘనపదార్థాలు తీసుకోలేని పక్షంలో ద్రవ రూపంలో ఉన్న పదార్థాలను ఎక్కువసార్లు తీసుకోవాలి. ఇలా చేస్తే శరీరంలోని నీరు, లవణాల శాతం తగ్గకుండా జాగ్రత్త పడవచ్చునన్నారు. ప్రస్తుతం ఎండలు మండుతున్న నేపథ్యంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నీడపట్టున ఉండటం చాలా ముఖ్యం. ఇదే నెలలో మదర్స్ డే కూడా ఉన్న నేపథ్యంలో... మహిళలు తమ కోసం, తమ కుటుంబం కోసం సంవత్సరంలో ఒకసారి రొమ్ము ,పొట్ట, గర్భాశయం స్కానింగ్, నెలలో ఒకసారి క్యాన్సర్ కారక రక్త పరీక్షలు చేయించుకోవాలని చెప్పారు. 40 ఏళ్లు దాటిన మహిళలు ఈ జాగ్రత్తలు తీసుకుంటే రాబోవు క్యాన్సర్ విపత్తును ముందుగానే పసిగట్ట వచ్చునన్నారు. మహిళలు తమ ఆరోగ్యము కొరకు కొంత సమయం వెచ్చించుకోవాలని కోరారు. రొమ్ములను మహిళలు క్రమబద్ధంగా టెస్ట్ చేయించుకుంటే ఏమైనా గడ్డలు వచ్చే అవకాశం ఉంటే ముందుగానే తెలిసిపోతుందని అన్నారు. దీంతో డాక్టర్ను కలిసి ముందుగానే వారిచ్చే సూచనలతో క్యాన్సర్ ను ఎదుర్కోవచ్చును అన్నారు. కొత్తగా పొట్ట నొప్పి ఉబ్బరంగా ఉన్న డాక్టర్ని సంప్రదించడం మరిచిపోవద్దని హితవు చెప్పారు.

# కారు గుర్తుకే ఓటేద్దాం - బీఆర్ఎస్ పార్టీనే గెలిపిద్దాం

## అభివృద్ధి కుంటూ పడకుండా కొనసాగాలంటే బిఆర్ఎస్ రావాలి : డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : గత సీఎం కేసీఆర్ పాలనలో సంక్షేమ అభివృాఎద్ధి పథకాలు అమలుతో తెలంగాణ శరవేగంగా అభివృాఎద్ధి సాధించిందని రాష్ట్రంలో సంక్షేమం అభివృాఎద్ధి జోడెద్దుల పరుగులు తీసిందని, ఆ అభివృాఎద్ధి కుంటూ పడకుండా రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అనుక్షణం ప్రజా శ్రేయస్సు కొరకు కష్టపడుతున్న మల్కాజ్గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మల్కాజ్గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపుకై మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ, శంబిపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఆదేశాల మేరకు సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో 33వ డివిజన్ లో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, కో-ఆప్షన్ సభ్యులు ఏనుగుల అభిషేక్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటి ప్రచారంలో పాల్గొని బీఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి ఎంపి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకులు, అసోసియేషన్ సభ్యులు, మహిళా నాయకులు, బతుకమ్మ టీమ్, స్థానికులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ కన్వీనర్‌గా పొన్నం రవీందర్ యాదవ్



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్; తెలంగాణ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ కన్వీనర్ గా మంథని కి చెందిన పొన్నం రవీందర్ యాదవ్ ని నియమించారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు పొన్నం అశోక్ గౌడ్ కి, ఐటి పరిశ్రమ ల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కి, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నాపై నమ్మకంతో నాకు ఈ పదవి బాధ్యతలు కట్టబెట్టిన నాయకులకు విధేయత తో పనిచేస్తూ పార్టీ అభివృాఎద్ధికి అలాగే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు కృాఎషి చేస్తానని తెలిపారు.

## ఈ.వి.ఎం.ల కమీషనింగ్‌ను అధికారులు-సిబ్బంది ఏలాంటి పొరపాట్లు లేకుండా చూడాలి-ఆర్.ఓ. అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃపార్లమెంట్ ఏన్నికల నేపథ్యంలో ఈ.వి.ఎం.ల కమీషనింగ్‌ను అధికారులు,సిబ్బంది ఏలాంటి పొరపాట్లు లేకుండా జాగ్రత్తగా నిర్వహించాలని హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిశెట్టి సూచించారు. సోమవారం మాసబ్‌ట్యాంక్‌లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలోని డి.ఆర్.సి. సెంటర్లో కార్వాన్ అసెంబ్లీ సెగ్మెంట్‌కు సంబంధించిన ఈ.వి.ఎం. కమీషనింగ్,సెగ్రేషన్,వివి ప్యాట్లలో సింబల్ లోడింగ్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వివి ప్యాట్లలో సింబల్ లోడింగ్‌ను జాగ్రత్తగా చేయాలని, ఈ.వి.ఎం. కమీషనింగ్‌ను పూర్తిఅయిన తర్వాత మాక్ పోలింగ్‌ను నిర్వహించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్.ఓ.జ్యోతి , దండు అహల్య తదితరులు పాల్గొన్నారు.



అభినందనః నేహిత తుమ్మలపల్లి,విరాజిత కులకర్ణి,రోకుల శ్రీహిత, బొద్దిరెడ్డి శ ష్మిత ,మాచినేని అమృత లహరి-శర్వాని నాట్యకళాశాల విద్యార్థులు,నృత్యగురువు తుమ్మలపల్లి హరిప్రియ.రవీంద్రభారతిలో విజయమాధవి సంస్థ వేదికపై భర త నాట్యం చేసి అలరించారు. ఈ బాలలను గురువు తుమ్మలపల్లి అభినందించారు.

-ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్

# గౌడుల ప్రాతినిథ్యాన్ని గెలిపించుదాం

### గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణ గౌడ్ పిలుపు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో గౌడ సామాజిక వర్గ ఓటర్లు, ప్రధాన పార్టీల నుండి పోటి చేస్తున్న గౌడ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించుకోవాలనీ గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్ పిలుపునిచ్చారు. సోమవారం సంఘం రాష్ట్ర కమిటీ తీర్మానం మేరకు విడుదల చేసిన ప్రకటనలో... పార్లమెంట్ లో గౌడన్నల సమస్యల తో పాటు ,బడుగు బహుజన వర్గాల గొంతుక వినిపించాలి అంటే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వారసత్వం పార్లమెంటులో ఉండాల్సిన చారిత్రకమైన అవసరం ఉందని ఆయన అన్నారు. మనకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే సమయం ఆసన్నమైనదని, మన బలం, బలగం చూపించాలని గుర్తు చేశారు. దీనికోసం గౌడ జాతి బిడ్డలంతా ఐక్యమత్యంతో ప్రచారం నిర్వహించాలని కోరారు. ఎన్నికల తర్వాత పార్లమెంట్ లో జరిగె కులగణన, బిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ,చట్ట సభల్లో సామాజిక న్యాయం, కులాల వారి వృాఎత్తిదారులకు కేంద్ర బడ్జెట్ లో వాట కోసం కొట్లాడే నాయకత్వం ఉండాల్సిన అవసరం అవసరం ఎంతైన ఉందని వెల్లడించారు. బీ ఆర్ యస్ నుండి పోటి చేస్తున్న సికింద్రాబాద్ ఎంపి అభ్యర్థి పద్మరావు గౌడ్, భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా పోటి చేస్తున్న భూర నర్సయ్య గౌడ్ లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అంబాల నారాయణ గౌడ్ పిలుపునిచ్చారు.

## పి.ఆర్.సి.-2023 కమిటీ సభ్యులందరిని కల్సిన టి.ఎన్.జి.ఓ.కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃటి.ఎన్.జి.ఓ.యూనియన్ కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ ఆధ్వర్యంలో సోమవారం పి.ఆర్.సి.-2023 కమిటీ సభ్యులందరిని కలవడం జరిగింది. ఈ సందర్భంగా జగదీశ్వర్ మీడియాతో ఆనాటి ముఖ్య అంశాలైన మెడికల్ ఇన్వాల్యుయేషన్ పై రిటైర్ అయిన ఉద్యోగుల పిల్లలకు కంపాషినేట్ అపాయింట్‌మెంట్‌పై వెంటనే ఆదేశాలు జారీ చేయాలని, కాంట్రీబ్యూటర్ పెన్షన్ స్కీమ్ ఏత్తివేసి,పాత పెన్షన్ విధానంను అమలు చేయాలని, కాంట్రాక్ట్,ఆవుట్ సోర్సింగ్‌లో పనిచేస్తున్న ఉద్యోగులను వెంటనే రెగ్యూలరైజ్ చేయాలని,మెరుగైన పి.ఆర్.సి.ని ఇవ్వాలని, హెల్త్ కార్డులు అన్ని ప్రైవేట్ ఆసుపత్రుల్లో వర్తింపజేయాలంటూ పి.ఆర్.సి.కమిటీ చైర్మన్ శివశంకర్‌ను కోరడం జరిగిందని మారం జగదీశ్వర్ తెలిపారు. అందుకు పి.ఆర్.సి.కమిటీ సభ్యులందరు సానుకూలంగా స్పందించి అతి త్వరలో ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను సానుకూలంగా పరిష్కరించబడతాయన్నారు. ఈ సమావేశంలో టి.ఎన్.జి.ఓ.హైదరాబాద్,రంగారెడ్డి జిల్లాల అధ్యక్షులు ఎస్.ముజీబ్ హుస్సేనీ,లక్ష్మణ్, కేంద్ర సంఘం నాయకులు కె.వేంకట్, ఎం.సత్యనారాయణ గౌడ్,కొండల్‌రెడ్డి, సిటీ యూనియన్ అధ్యక్షులు కె. శ్రీకాంత్ పాల్గొన్నారు.

## రోడ్ షో లో పాల్గొన్న కందాడి జ్యోత్స్నా శివ రెడ్డి



కొంపల్లి మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ లో మల్కాజ్గిరి గిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇంచార్జి కోలన్ హనుమంత్ రెడ్డి, కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డిలు కలిసి లోక్ సభ ఎన్నికల రోడ్ షో లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కందాడి జ్యోత్స్నా శివ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా సమన్వయంతో మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృాఎషి చేయాలని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో విజయదుందుభి మోగించినట్లే, లోక్‌సభ ఎన్నికల్లోనూ విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

### భారీగా చేరికలతో బిజెపిదే విజయం - కొండా విశ్వేశ్వర్ రెడ్డి







హైదరాబాద్, మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికలకు సమయం నిద్ర పడుతున్న కొద్ది భారతీయ జనతా పార్టీలోకి చేరికలు జోరుగా సాగుతున్నాయి. సోమవారం చేవెళ్ల నియోజకవర్గం లోని శంకర్ పల్లి మండలానికి చెందిన ఆరుగురు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన సర్పంచ్ లు భారతీయ జనతా పార్టీలో చేరారు. వారికి ఆ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కాషాయ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేవెళ్ల ప్రాంతంలో భారతీయ జనతా పార్టీకి రోజురోజుకు ఆదరణ పెరుగుతుందని అన్నారు. చేవెళ్ల గడ్డపై కాషాయ జెండా ఎగరవేసేందుకు అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా బిజెపిలో చేరుతున్నారని ఆయన తెలిపారు. బిజెపి జోరు చూసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డికి ఓటమి భయం పట్టుకుందని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఎద్దేవా చేశారు. రంజిత్ రెడ్డి గతంలో చేసిన కోళ్ల స్కాం, దాణా స్కాం ప్రజలందరికీ తెలుసని అన్నారు. ఫిలింనగర్ భూముల్లో హనుమాన్ ఆలయాన్ని కూల్చి వేసిన పాపం రంజిత్ రెడ్డిని వెంటాడుతుందని ఈసారి ఆయన ఓడిపోవడం ఖాయమని కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### పలు ప్రాంతాల్లో కాంగ్రెస్ విస్తృతంగా ఎన్నికల ప్రచారం



దుందిగల్ మేజర్ న్యూస్ : పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు కైవసం చేసుకోవడమే లక్ష్యంగా తెలంగాణ కాంగ్రెస్ కసరత్తు చేస్తోంది. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో నేతలు ప్రచార జోరును పెంచారు. సోమవారం మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 8 జ్వాచ్ఎర్సి డివిజన్ లలో నిర్వహించిన రోడ్ షో, కార్నర్ మీటింగ్ లలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ తో కలిసి ట్పిుు ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి, టిపిసిసి జనరల్ సెక్రటరీలు కందాడి జ్యోత్స్న శివారెడ్డి, సొంటి రెడ్డి పున్నారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ నాయకులు, యూత్, ఎన్ఎస్యుఐ నాయకులు, సేవాదళ్ నాయకులు, ఐఎన్టియుసి నాయకులు, ఎస్సీ సెల్, ఎస్టి సెల్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# సబ్బండ వర్గాలకు కాంగ్రెస్ పెద్దపీట : శేరి సతీష్ రెడ్డి

- హౌసింగ్ బోర్డ్ నిర్మించింది కాంగ్రెస్ ప్రభుత్వమే
- ఫోర్త్ ఫేస్ వెంచర్ 2లో సమస్యలు పరిష్కరిస్తాం
- మహిళా నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరిక





కూకట్ పల్లి మేజర్ న్యూస్, కాంగ్రెస్ ప్రభుత్వం సబ్బండ వర్గాల అభివృాఎద్ధి కోసం నిరంతరం కృాఎషి చేస్తుందని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు.పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని అల్పాదయ వర్గాలు ఫేస్ 2 పలువురు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హౌసింగ్ బోర్డ్ కాలనీ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది కాంగ్రెస్ పార్టీని అన్నారు. హౌసింగ్ బోర్డ్ కాలనీతోపాటు ఫోర్త్ ఫేస్ లోని వెంచర్ 2 లో నెలకొన్న సమస్యలను ఎన్నికల తర్వాత పరిష్కరిస్తామని అన్నారు. మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి కి ఓటు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా ఇంటింటికి ప్రచారం నిర్వహించి కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణలో స్థిర పడిన 26 కులాలను అన్యాయంగా ఓసి జాబితాలో చేర్చారని సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీకి ఆకర్షితులై శెట్టి బలిజ ఉద్యమ నాయకురాలు ధనలక్ష్మి కాంగ్రెస్ పార్టీలో చేరారు. మల్కాజ్ గిరి పార్లమెంటు అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి కుమార్తె మనిషా రెడ్డి ధనలక్ష్మికి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఇతర పార్టీల చెందిన పలువురు మహిళా నాయకురాళ్ళు పుష్ప వేణి, కృాఎష్ణ కుమారి, దేవి, పద్మ, లక్ష్మి వారి అనుచరులతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. 26 కులాలకు చెందిన వారిని అన్యాయంగా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఓసి కులాల్లో చేర్పించడం మూలంగా తమకు తీరని అన్యాయం జరిగిందని కాంగ్రెస్ పార్టీలో చేరిన 26 కులాల పోరాట నాయకురాలు ధనలక్ష్మి తెలిపారు. తాము కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలువు కోసం కృాఎషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సంధ్యారాణి ,టి ప్రవీణ్ కుమార్ డివిజన్ అధ్యక్షులు, రజిత డివిజన్ అధ్యక్షురాలు, వర్కింగ్ ప్రెసిడెంట్ అరవింద్ రెడ్డి, మేకలు మైకల్, రాజేష్ గౌడ్, అప్పారావు, సూరిబాబు , అనిల్ రెడ్డి, శేషగిరిరావు, నితీష్ గౌడ్, సుందరి, తదితరులు పాల్గొన్నారు.

# హామ్స్టెక్‌లో గ్రాఫికో 2024 మొదటి వార్షిక డిజైన్, విజువల్ ఆర్ట్స్ ప్రదర్శన



హైదరాబాద్ మేజర్ న్యూస్ : క్రియేటివ్ ఎడ్యుకేషన్‌లో ప్రముఖ సంస్థ అయిన హామ్స్టెక్ కాలేజ్, గ్రాఫికో వార్షిక గ్రాఫిక్ డిజైన్ ఈవెంట్‌ను నిర్వహించింది. ప్రతిభ యొక్క అసాధారణ ప్రదర్శన అతిథులు మరియు న్యాయనిర్ణేతలపై శాశ్వత ముద్ర వేసింది. నాగార్జున హిల్స్ క్యాంపస్‌లోని హామ్స్టెక్ లో జరిగిన ఈ కార్యక్రమంలో సృాఎజనాత్మకత మరియు సాంకేతికత యొక్క కలయికను డిజైన్ ఔత్సాహికులు మరియు పరిశ్రమ నిపుణులు పాల్గొన్నారు ప్రతి విద్యార్థి యొక్క వ్యక్తిగత దృాఎక్పథం మరియు నైపుణ్యాన్ని ప్రతిబింబించే విధంగా అవార్డు గెలుచుకున్న డిజైనర్ , గ్రాఫిక్స్ గురువు కైలాష్ నాయక్ మార్గదర్శకత్వంలో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను సాధించారు. సంస్థ వారి సృజనాత్మకత యొక్క సరిహద్దులను ముందుకు తీసుకురావడానికి వారిని ప్రోత్స హించే లక్ష్యంతో అవార్డు వేడుకనిర్వహించారు ఈ సందర్భంగా అజితా రెడ్డి మాట్లాడుతూ , గ్రాఫికో అనేది పరిశ్రమ నిపుణులు మరియు నిపుణుల ముందు తమ ప్రతిభను ప్రదర్శించడానికి వర్ధమాన డిజైనర్లకు ఒక మాధ్యమం. ఈ ఈవెంట్ వారి బలాలను గుర్తించడంలో మరియు వారి జ్ఞానం ప్రకారం ఆచరణాత్మక అనుభవాన్ని పొందడంలో వారికి సహాయపడుతుంది. గ్రాఫికో అనేది విద్యార్థుల అభ్యాసానికి నిదర్శనం మరియు ఒక ఈవెంట్ హిట్ కావడానికి అవసరమైన ప్రతిదాన్ని కలిగి ఉంది!హామ్స్టెక్ విద్యార్థులు తమ ప్రతిభను మరియు నెట్‌వర్క్‌ను పరిశ్రమ నిపుణులతో ప్రదర్శించడానికి డైనమిక్ ప్లాట్‌ఫారమ్‌ను అందించింది. సెలబ్రిటీ మెంటార్‌ల మార్గదర్శకత్వంలో వారిని పరిశ్రమకు సిద్ధంగా ఉండేలా చేయడం మరియు రాణించేలా చేయడం ఈ ఈవెంట్ లక్ష్యం.సృాఎజనాత్మక విద్యా రంగంలో 30 సంవత్సరాలుగా ఫ్యాషన్ డిజైన్, ఇంటీరియర్ డిజైన్, ఫోటోగ్రఫీ, బేకింగ్ మరియు మరెన్నో పోటీ పారిశ్రామిక రంగాలలో 26,000 విద్యార్థులకు విద్యను అందించామని నీతా లుల్లా, షబ్నం గుప్తా, అవినాష్ గోవారికర్ మరియు కైలాష్ నాయక్ వంటి ప్రముఖ సలహాదారులతో, హామ్స్టెక్ విద్యార్థులు పరిశ్రమ లెజెండ్‌ల నుండి నేర్చుకునేలా చేస్తుంది. హామ్స్టెక్‌లో, పరిశ్రమ నిపుణులు మరియు అధ్యాపకుల పూర్తి మద్దతుతో విద్యార్థులు తమ డొమైన్ అధ్యయనాన్ని అన్వేషించడానికి మరియు నేర్చుకోవడానికి స్వేచ్ఛను కలిగి ఉంటారు. వృాఎత్తిపరమైన ప్రపంచం యొక్క ఎప్పటికప్పుడు మారుతున్న డిమాండ్లను తీర్చగల అటువంటి ఆప్టిట్యూడ్ మరియు నైపుణ్యాలను పెంపొందించడానికి వారు శిక్షణ పొందుతారు అని అన్నారు.

# గడ్డం రంజిత్ రెడ్డిని గెలిపించుకుందాం ఏకాంత్ గౌడ్

-పేదలకు అండగా ఉండేది కాంగ్రెస్ పార్టీ

-బిజెపి పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన యువకులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిగా రంజిత్ రెడ్డిని గెలిపించుకుంటే మన ప్రాంతాన్ని అభివృాఎద్ధి చేసుకోవచ్చని శేర్లింగంపల్లి నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పల ఏకాంత్ గౌడ్ అన్నారు. వివేకానంద నగర్ డివిజన్ రిక్షాపుల్లర్స్ బిజెపి యువ నాయకులు బొజ్జ అనిల్, అశోక్ లు డివిజన్ ఎలక్షన్ ఇంచార్జ్ నాగేశ్వర్ రావు , డివిజన్ ఇంచార్జ్ ఏకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.అనంతరం పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ నాయకత్వంలో ఎంపీ రంజిత్ రెడ్డికి వివేకానంద నగర్ డివిజన్ డివిజన్ నుంచి అత్యధిక మెజార్టీ తీసుకొస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అల్వాల్, భాస్కర్, పల్నాటి అశోక్, గణేష్ గౌడ్, చలపతి రావు, నాగరాజు, నవీన్, అశోక్, మర్ల శ్రీను, వినోద్, తదితరులు పాల్గొన్నరు.

# రంజిత్ రెడ్డి గెలుపుతోనే చేవెళ్ల అభివృద్ధి సాధ్యం : జగదీశ్వర్ గౌడ్

భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, రంజిత్ రెడ్డి గెలుపుతోనే చేవెళ్ల అభివృాఎద్ధి సాధ్యమవుతుందని శేరిలింగంపల్లి నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే జగదీశ్వర్ గౌడ్ అన్నారు.శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ సమక్షంలో డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని సాయి నగర్ వెస్ట్ సాయి నగర్ ఈస్ట్ కాలనీలకు చెందిన వందల మంది కాలనీ వాసులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సంజీవ్ రెడ్డి, దొడ్ల రామకృాఎష్ణ గౌడ్, సమ్మారెడ్డి, అనిల్ రెడ్డి, జి.ప్రభాకర్, శివరాజ్ గౌడ్, భాస్కర్ రెడ్డి, బత్తిన వెంకటేష్ గౌడ్, నరసింగరావు, దొడ్ల భారత్ గౌడ్, .రఘు, శ్రీనివాస్, సుబ్బారావు, వెంకటేశ్వర్లు, అంజిబాబు, రామారావు, సుబ్బారావు, సంతోష్ బిరాదర్, శ్రీధర్, శేఖర్, గంగాధర్ గౌడ్, లింగమ్ గౌడ్, జానీ గౌడ్, భగవాన్, రమేష్, మోహన్ ప్రసాద్, గోవర్ధన్, నిఖిల్, దినేష్, చంద్రశేఖర్ రెడ్డి, సంతోష్, సోమయ్య గౌడ్, యశ్వంత్, చరణ్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలంతా కొండా వెంటే : కొండా సంగీతారెడ్డి



హైదరాబాద్, మేజర్ న్యూస్ : చేవెళ్ల పార్లమెంటు ప్రజలంతా బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారి వెంటే ఉన్నారన్నారు ఆయన సతీమణి కొండా సంగీతారెడ్డి. సోమవారం ఆమె మహేశ్వరం నియోజకవర్గం లోని అమీర్ పేట్, మాణిక్యమ్మ గూడా, కేకే బస్తి, సుబాన్ పూర్ ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా సంగీతా రెడ్డి మాట్లాడుతూ దేశంలో మరోసారి నరేంద్ర మోడీ నాయకత్వం లోని భారతీయ జనతా పార్టీ ఘనవిజయం సాధించ బోతున్నదని ధీమా వ్యక్తం చేశారు. మోడీ సర్కార్ అందిస్తున్న సంక్షేమ పథకాలు చేవెళ్ల ప్రజలకు ఎంతో ఉపయోగపడ్డాయని వారంతా మరోసారి మోదీని ప్రధాని చేయడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి నాయకత్వం పట్ల, ప్రజాసేవపై ఆయనకున్న శ్రద్ధ ఆసక్తులు ప్రజలందరినీ విశేషంగా ఆదరించాయని అన్నారు. మే 13న జరగనున్న పోలింగ్లో ప్రజలంతా స్వచ్ఛందంగా తరలి వచ్చి భారీ మెజార్టీతో కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలిపించాలని సంగీతారెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం కంటెస్టెడ్ ఎమ్మెల్యే అందెల శ్రీరాములు, బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు కొండా విశ్వేశ్వర్ రెడ్డి అనుచరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దేశంలో సుస్థిర పాలన మోడీతోనే సాధ్యం

- చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :మల్కాజ్గిరి పార్లమెంట్ ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ కర్మన్ ఘాట్ ఓల్డ్ విలేజ్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఇంటింటి ప్రచారం లో పాల్గొని భారతీయ జనతా పార్టీ ని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరుతున్నా వంగా మధుసూదన్ రెడ్డి . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మోడీ పాలనకు ప్రజలు తీరిగి స్వాగ తీస్తున్నారని, మోడీతోనే దేశం అన్ని రంగాలలో పురోగమిస్తుందనీ అన్నారు. పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చింది ప్రధాని మోడీ మాత్రమే అని , మెరుగైన పాలనకు మూడో సారి ముచ్చటగా మోడీని స్వాగతం పలకాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి ఈటల రాజేందరన్ను భారీ మెజార్టీతో గెలుపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు సుంకరి రమేష్ గౌడ్, లింగాల దశరథ గౌడ్, చీర గణేష్, పాముల మల్లేష్, చీర ఓం ప్రకాష్, వనం గిరి, పాలెం శ్రీకాంత్ గౌడ్, లోతుకుంట శేఖర్ గౌడ్, శ్రీధర్ గౌడ్, కోయిలకొండ సాయి, బసంత్, మరియు బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం : గడ్డం రజిత్ రెడ్డి

వివేకానంద నగర్ డివిజన్ టిఆర్ఎస్ నాయకులు సురేష్ కాంగ్రెస్ పార్టీలో చేరిక



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రంలో అభివృాఎద్ధి సంక్షేమం జరుగుతుందని.. రైతులకు ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేయడం జరుగుతుందని చేవెళ్ల పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి పేర్కొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి సమక్షంలో వివేకానంద నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు సురేష్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రంజిత్ రెడ్డి సురేష్ కి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేష్ గౌడ్, దీనెష్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# దేశ సంపదను అమ్ముకుంటున్న బీజేపీను ఓడించండి

**- దేశాన్ని నిర్మించిన కాంగ్రెస్‌ను గెలిపించండి - ఐ.ఎన్.టి.యు.సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై. నాగన్న గౌడ్ విజ్ఞప్తి**



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ, బడా కార్పొరేట్లకు దేశ సంపదను హోల్‌సేల్ గా అమ్ముకుంటున్న బీజేపీ ను ఈ లోక్ సభ ఎన్నికల్లో చిత్తుగా ఓడించి, దేశాన్ని నిర్మించిన కాంగ్రెస్ ను గెలిపించాలని ఐ.ఎన్.టి.యు.సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై. నాగన్న గౌడ్ పిలుపునిచ్చారు. కార్మిక, రైతు, ప్రజా వ్యతరేక విధానాలకు పాల్పడుతున్న నిరంకుశ మోదీ ప్రభుత్వాన్ని ప్రజలు తమ ఓటు ద్వారా ఓడించి తరిమికొట్టాలని అయన విజ్ఞప్తి చేశారు. నారాయణగూడ లోని ఐ.ఎన్.టి.యు.సి కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఐ.ఎన్.టి.యు.సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. డి. చంద్ర శేఖర్, ఉపాధ్యక్షులు ఎంబి. విజయ్ కుమార్, కార్యదర్శులు ఎస్. నరసింహ రెడ్డి, గోదా మల్లేష్ గౌడ్ తదితరులతో కలసి వై. నాగన్న గౌడ్ మాట్లాడారు. కేంద్రంలో గత కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రభుత్వరంగ సంస్థలు ఏర్పాటు చేసి లక్షలాదిమంది పౌరులకు ఉద్యోగావకాశాలు కల్పించాయని, ఇప్పటికి లాభాల్లో నడుస్తున్న ప్రభుత్వరంగ సంస్థలను మోదీ ప్రభుత్వం నిర్వీర్యం చేసి ఉద్యోగావకాశాలు లేకుండా చేసిందని మండిపడ్డారు. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ తెలంగాణ ప్రజలకు నిలువునా మోసం చేసిందని, కార్మికులకు, రైతులకు, మహిళా, విద్యార్థి, యువతకు చేసిందేమీలేదని, కేవలం అవినీతికి పాల్పడడం తప్ప అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తరువాత ఐ.ఎన్.టి.యు.సి సలహా మేరకు ఆర్టీసీ ఉద్యోగులకు 21 శాతం ఫిట్మెంట్ తోపాటు ఫిక్స్ డిపాజిట్ విడుదల సౌకర్యం మరియు ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి రూ. 12 వేలు ఆర్థిక సహాయం ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి కల్పించారని గుర్తు చేశారు. ఉపాధి హామీ పథకంను పట్టణ ప్రాంతాలకు కూడా విస్తరిస్తామని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మానిఫెస్టో లో ప్రకటించిందని అన్నారు. సంఘటిత, అసంఘటిత, వ్యవసాయ, స్కీం, రవాణారంగా, అంగన్వాడీ, ఐకెపి, భావన నిర్మాణ మరియు ప్రైవేట్ సెక్టార్ లలో పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలని ఐ.ఎన్.టి.యు.సి జాతీయ అధ్యక్షులు జి. సంజీవ్ రెడ్డి నేతృత్వ బృందం ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి కలసి విజ్ఞప్తి చేసిందని, దీనిపై అయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. నమోదు చేసుకున్న 17 లక్షలమంది భవననిర్మాణ కార్మికులు, 20 లక్షలమంది రవాణా కార్మికుల సంక్షేమ కార్యక్రమాలకు కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో నిధులు మంజురుకు శ్రీకారంచుడుతుందని అయన వెల్లడించారు. సంజీవ్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం నుండి ఇటీవలే 90 లక్షలమంది ఐ.ఎన్.టి.యు.సి సభ్యత్వం కేంద్ర కార్మిక మంత్రుత్వ శాఖకు అందజేశామని చెప్పారు. ఐ.ఎన్.టి.యు.సి అనుబంధ కార్మిక సంఘాలు, ప్రభుత్వరంగ సంస్థల కార్మికులు, అసంఘటిత కార్మికులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలువు కోసం కృషి చేయాలనీ వై. నాగన్న గౌడ్ విజ్ఞప్తి చేసారు. ఆర్. డి. చంద్ర శేఖర్ మాట్లాడుతూ ... 73 షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్ మినిమం వేజెస్ కొత్త జిఓ ను రాష్ట్ర ప్రభుత్వం తీసుకవచ్చి అమలు చేయాలనీ, అలాగే ప్రైవేట్ కార్మికులకు ఇందిరమ్మ ఇళ్లను అందజేయాలని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డినీ కోరారు. కేంద్ర నూతన మోటార్ వాహన చట్టాన్ని రాష్ట్రంలో అమలు చేయవద్దని అన్నారు. కార్మికుల హక్కులను, ప్రభుత్వరంగ సంస్థలను రక్షించుకోవడానికి కార్మికవర్గమంతా ఏకమై కాంగ్రెస్ పార్టీ ను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఐ.ఎన్.టి.యు.సి జాతీయ అధ్యక్షులు జి. సంజీవ్ రెడ్డి సూచనా మేరకు ఐ.ఎన్.టి.యు.సి తెలంగాణ శాఖ కాంగ్రెస్ పార్టీకి పూర్తి మద్దతిస్తూ రాష్ట్రంలో అన్ని పార్లమెంట్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలువు కోసం ఐ.ఎన్.టి.యు.సి శ్రేణులు పెద్దఎత్తున ప్రచారం నిర్వహిస్తున్నారని ఆర్. డి. చంద్ర శేఖర్ తెలిపారు. ఈ సమావేశంలో ఐ.ఎన్.టి.యు.సి రాష్ట్ర నేతలు ఏం. రమేష్ గౌడ్, ఏం. రాజేందర్ రెడ్డి, కె. ఉపేందర్, బి. రామకృష్ణ రెడ్డి, శంకర్ నాయక్, డి. మహేష్, సిఎండెర్ రెడ్డి, బి. వీరన్న, దేవేందర్ పాల్గొన్నారు.

# పోలింగ్ నిర్వహణ తీరుతెన్నులను నిశితంగా పరిశీలించాలి

**- జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ - ఎన్నికలలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమైనది - జనరల్ అబ్జర్వర్ శ్రీవిద్య**



హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):ఎన్నికలలో కీలకమైన ఓటింగ్ ప్రక్రియకు సంబంధించిన ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలన జరపాలని జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ మైక్రో అబ్జర్వర్లకు సూచించారు. పోలింగ్ సరళిని సూక్ష్మ స్థాయిలో పరిశీలన చేయుటకు నియమించబడిన మైక్రో అబ్జర్వర్లకు సోమవారం బంజారాహిల్స్ లోని కొమరం భీమ్ ఆదివాసి భవన్ లో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ మాట్లాడుతూ, ఎన్నికల సంఘం నిబంధనలు తు.చ తప్పకుండా అమలయ్యేలా, ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికల ప్రక్రియ జరిగేలా సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ కు సంబంధించిన ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన ఏర్పర్చుకోవాలని, అప్పుడే పోలింగ్ తీరుతెన్నులను నిశితంగా పరిశీలించ గల్గుతారన్నారు. ముఖ్యంగా పోలింగ్ కు ముందు రోజు ఉదయం నిర్ణీత సమయంలోగా డిస్ట్రిబ్యూషన్ సెంటర్ కు చేరుకొని పోలింగ్ సిబ్బందికి అందించే సామాగ్రి సక్రమంగా అందినదా లేదా అన్నది పరిశీలించాలని, అనంతరం పోలింగ్ సిబ్బందితో కలిసి పోలింగ్ స్టేషన్లకు చేరుకోవాలని సూచించారు. మైక్రో అబ్జర్వర్ల పాత్ర ప్రతి దశలో నిర్ణయాత్మకంగా ఉంటుందని, నిబంధనలకు అనుగుణంగా మాక్ పోలింగ్ జరగాలని,పోలింగ్ రోజు ఏజెంట్ల సమక్షంలో ఉదయం 5.30 గంటలకే మాక్ పోల్ ప్రక్రియ జరిగేలా చూడాలని, ఒకవేళ ఏజెంట్లు ఎవరూ హాజరు కాని పక్షంలో 15 నిమిషాలు వేచి చుసిన మీదట మైక్రో అబ్జర్వర్ల సమక్షంలో మాక్ పోల్ నిర్వహించాల్సి ఉంటుందన్నారు. మాక్ పోల్, తదనంతరం చేపట్టే పోలింగ్ ప్రక్రియలు నిబంధనలకు అనుగుణంగా, పూర్తి పారదర్శకంగా జరుగుతున్నాయా లేదా అన్నది నిశిత పరిశీలన చేయాలని, ఉదయం పోలింగ్ ప్రారంభం నుండి సాయంత్రం పోలింగ్ పూర్తయి సీల్ అయ్యేంతవరకు జరిగిన వివరాల నివేదికను జనరల్ అబ్జర్వర్ కు అందించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలూ ఉన్నాయా లేవా అన్నది, సీక్రెట్ పోలింగ్ కంపార్ట్మెంట్ సరిగానే ఏర్పాటు చేశారా అన్నది పరిశీలించాలన్నారు. ఎక్కడైనా సాంకేతిక లోపాల వల్ల ఈ.వీ.ఎం లు పనిచేయకపోతే, వాటి స్థానంలో వేరే ఈ.వీ.ఎం లను ఎలా అమరుస్తున్నారు అన్నది పరిశీలన చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, ఇతర అధికారులు నిర్వర్తిసున్న విధులను గమనించాలన్నారు.పోలింగ్ ప్రారంభమైనప్పటి నుండి పూర్తయ్యేంత వరకు అన్ని అంశాలను గమనిస్తూ, ఎప్పటికప్పుడు జనరల్ అబ్జర్వర్ దృష్టికి తీసుకెళ్లాలని, ఓటింగ్ గోప్యతను కాపాడే విధంగా మైకో అబ్జర్వర్లు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ఉదయం 7.00 గంటలకు పోలింగ్ ప్రారంభమై, సాయంత్రం ఆరు గంటల వరకు కొనసాగుతుందన్నారు. సమస్యాత్మక కేంద్రాలలో మరింత ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, పోలింగ్ కేంద్రం బయట, పరిసర ప్రాంతాల్లోనూ జరిగే అంశాలను గమనిస్తూ జాగరూకతతో వ్యవహరించాలని సూచించారు.పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా మైక్రో అబ్జర్వర్ల విధులు, బాధ్యతలకు సంబందించిన అంశాలను ఆయన వివరించారు. పూర్తి అవగాహనతో సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని మైక్రో అబ్జర్వర్లకు సూచించారు. హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం జనరల్ అబ్జర్వర్ పి.ఐ. శ్రీవిద్య మాట్లాడుతూ,ఎన్నికలలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమైనదని అన్నారు. ఈ సందర్భంగా ఆమెమైక్రో అబ్జర్వర్లకు పలు సూచనలు చేశారు.మైక్రో అబ్జర్వర్ ల విధులు బాధ్యతతో కూడుకున్నవని,మైకో అబ్జర్వర్లు కళ్ళు, చెవుల లాంటి వారని పోలింగ్ కేంద్రాలలో ప్రతి అంశాన్ని పరిశీలించాలని, పోలింగ్ ప్రారంభం నుండి ముగింపు వరకు ఎలాంటి సంఘటనలు జరిగినా, తమ నోటీసుకి తీసుకురావాలని తెలిపారు. ఓటింగ్ గోప్యతను కాపాడే విధంగా మైక్రో అబ్జర్వర్లు పనిచేయాలని సూచించారు.ఏలాంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలన్నారు. స్వేచ్ఛగా, ఎన్నికలు నిర్వహించాలన్నారు.ముఖ్యంగా పోలింగ్ కేంద్రాలలో కనీస మౌలిక వసతులు ఉండేలా చూసుకోవాలని, మైక్రో అబ్జర్వర్లు ప్రతి రిపోర్టును నేరుగా జనరల్ అబ్జర్వర్ కు ఇవ్వాలన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పోలింగ్ ప్రక్రియ జరగాలన్నారు.సీసీ కెమెరా ఓటింగ్ కంపార్ట్మెంట్ వైపు ఉండకూడదని, ఆయా విషయాలన్నింటిని సూక్ష్మంగా పరిశీలించాలని తెలిపారు.అనంతరం ఈవీఎం, వీవీ ప్యాట్ ల నిర్వహణ పైమైక్రో అబ్జర్వర్లకు హాండ్స్ ఆన్ శిక్షణ నిచ్చారు.శిక్షణ తరగతుల్లో మైక్రో అబ్జర్వర్లు,జిల్లా ఎన్నికల ట్రైనింగ్ నోడల్ అధికారి అడిషనల్ కమిషనర్ (యు బి డి)సునంద,ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

### వివి ప్యాట్లలో సింబల్ లోడింగ్‌ను

# త్వరగా పూర్తి చేయాలి

**రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిశెట్టి**



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃహైదరాబాద్ పార్లమెంట్ నియోజవర్గం ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థుల సింబల్‌ను వివి ప్యాట్‌లలో ఆదివారం రాత్రిలోగా లోడింగ్‌ను పూర్తి చేయాలని హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి,జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. ఆదివారం హైదరాబాద్ పార్లమెంటరి నియోజకవర్గంలోని చంద్రాయణ్‌గుట్ట, గోషామహల్, చార్మినార్, యాకుత్‌పురా,కార్వాన్,బహదూర్‌పురా, మలక్‌పేట్ నియోజకవర్గాల డి.ఆర్.సి. సెంటర్లను ఆయన సందర్శించి, అక్కడ ఉన్న వివి ప్యాట్‌లలో అభ్యర్థుల గుర్తుల లోడింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివి ప్యాట్‌లలో సింబల్ లోడింగ్ ప్రక్రియను ఆదివారం రాత్రి లోగా పూర్తి చేయాలని,అసెంబ్లీ సెగ్మెంట్లలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఈ.వి.ఎం.లను సెగ్రిగేషన్ పూర్తి చేయాలని ఆయన సూచించారు. డి.ఆర్.సి. కేంద్రాల్లో పనిచేస్తున్న సిబ్బందికి తాగునీరు,మజ్జిగను అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్.ఓ.లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నివేదిత సాయన్న గెలుపు ఖాయం

**ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



కాప్రా, మేజర్ న్యూస్...కంటోన్మెంట్ భారత రాష్ట్ర సమితి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిక సాయన్న గెలువు ఖాయం అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం తిరుమల గిరి లోని చిన్న కమేల లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీలు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆరు గ్యారంటీలను అమలుకు నోచుకోలేదని కాలయాపన చేస్తూ సమయం గడుపుతున్నారని, గత ప్రభుత్వ సంక్షేమ పథకాలు పూర్తిగా నిలిపివేయబడ్డాయని గుర్తు చేశారు. కంటోన్మెంట్ లో మరో సారి గులాబీ జెండా ఎగరడం పక్క అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో దేవేందర్ రెడ్డి, కార్పొరేటర్ ప్రభుదాస్ మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు శ్రీనివాస్ రెడ్డి , పార్టీ నాయకులు సాయి జెన్ శేఖర్ ,ఆకుల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య

సబ్-ఎడిటర్స్ కావలెను

'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు

సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను

సంప్రదించవలసిన ఫోన్ నెం.

9494662279

మేనేజర్ - హెచ్ఆర్

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# అమెరికన్ బ్రూ క్రాఫ్ట్స్ బ్రూవరీని ఒడిశాలో కొనుగోలు చేసింది




హైదరాబాద్ మేజర్ న్యూస్ : బ్రూలకు ప్రసిద్ధి చెందిన ప్రముఖ బ్రూయింగ్ కంపెనీ అమెరికన్ బ్రూ క్రాఫ్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఏబిసిఎల్), భారతదేశంలోని ఒడిశాలో ఉన్న డెంజాంగ్ బ్రూవరీని ఇటీవల కొనుగోలు చేసినట్లు వెల్లడించింది. ఏబిసిఎల్ ఈ బ్రూవరీ కొనుగోలు మరియు వునరుద్ధరణ కోసం రూ. 80 కోట్లు కంటే ఎక్కువ పెట్టుబడి పెట్టాలని భావిస్తోంది. ఈ బ్రూవరీకి నెలకు 2 లక్షల కేసుల కంటే ఎక్కువ బీరును ఉత్పత్తి చేయగలదు. అవార్డు గెలుచుకున్న ఫ్లయింగ్ మంకీ, బ్లాక్‌బస్టర్ మరియు కర్జురా శ్రేణి బీర్‌ల బ్రూవర్‌గా ఖ్యాతి గడించిన అమెరికన్ బ్రూ క్రాఫ్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క యాజమాన్య సామర్థ్యం ను నెలకు 8 లక్షల కేసులకు ఇది పెంచుతుంది. ఈ వ్యూహాత్మక చర్య ఏబిసిఎల్ కు కి ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. దీనితో పాటుగా తూర్పు మరియు ఈశాన్య భారతదేశంలో తమ కార్యకలాపాలను విస్తరించడానికి తోడ్పడుతుంది. దేశవ్యాప్తంగా బీర్ ప్రేమికులకు అధిక-నాణ్యత కలిగిన క్రాఫ్ట్ బీర్‌లను అందించడంలో దాని నిబద్ధతను మరింత పటిష్టం చేస్తుంది. శక్తివంతమైన క్రాఫ్ట్ బీర్ పరిశ్రమలో కంపెనీని ముందుకు నడిపిస్తూ, ఏబిసిఎల్ యొక్క వృద్ధి మరియు ఆవిష్కరణల లక్ష్యం తో ఈ విలీనం సజావుగా సాగుతుంది. చిన్న బ్యాచ్‌లలో బీర్‌ను ఉత్పత్తి చేయడం ద్వారా నాణ్యత మరియు స్థిరత్వాన్ని ఏబిసిఎల్ నిర్ధారిస్తుంది. ప్రతి బ్యాచ్ ఖచ్చితమైన పరిశోధనకు ఎదుర్కొంటుంది మరియు విశేషమైన ఫ్లేవర్ ప్రొఫైల్‌ను నిర్ధారించడానికి జాగ్రత్తగా ఎంచుకున్న ప్రీమియం మాల్ట్‌లు మరియు హాప్‌లను ఉపయోగించి రూపొందించబడింది. ఈ కంపెనీని సొంతం చేసుకోవటంతో , ఏబిసిఎల్ ఇప్పుడు మూడు అత్యాధునిక బ్రూవరీలను నిర్వహిస్తుంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మరియు ఒడిశాలో ఉన్న ఈ అత్యాధునిక బ్రూవరీ లు సరికొత్త జర్మన్ టెక్నాలజీతో ఉత్తమమైన బ్రూలను అందించడానికి మరియు కార్యకలాపాలు నిర్వహిస్తున్న భౌగోళిక ప్రాంతాలలో స్థిరమైన మరియు క్రమమైన సరఫరాను నిర్వహించడం చేయనుంది. అమెరికన్ బ్రూ క్రాఫ్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ మరియు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నాగేంద్ర తాయీ మాట్లాడుతూ, అమెరికన్ బ్రూ క్రాఫ్ట్స్ కుటుంబంలో డెంజాంగ్ బ్రూవరీని చేర్చడం ద్వారా మా కార్యకలాపాలను విస్తరించటం పట్ల సంతోషంగా వున్నాము. ఈ కొనుగోలు మా ఉత్పత్తి సామర్థ్యాన్ని విస్తరించడానికి మరియు ఈ ప్రాంతం అంతటా వినియోగదారుల నుంచి పెరుగుతున్న డిమాండ్ తీర్చడంలో మాకు సహాయపడుతుంది. దేశంలోని తూర్పు మరియు ఈశాన్య ప్రాంతాల్లో మా పరిధిని విస్తరించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. భారతదేశం లో బీర్ సంస్కృతి ని ప్రోత్సహించాలనే నిబద్ధతతో వున్నాము. బీర్ ప్రేమికులకు మరింత వైవిధ్యత అందించాలనుకుంటున్నాము. బీర్ ప్రేమికులు మా బ్రూలను ఆస్వాదించడానికి మరియు అత్యుత్తమ సమయం పొందేందుకు తోడ్పడటానికి , రుచి మరియు సువాసనలతో ప్రతి బ్యాచ్ యొక్క స్థిరత్వాన్ని నిర్ధారిస్తూ బ్రూలను జాగ్రత్తగా సిద్ధం చేసే మరియు పర్యవేక్షించే అనుభవజ్ఞులైన బ్రూ మాస్టర్‌ల బృందం మా వద్ద ఉంది. మమ్మల్ని ప్రత్యేకంగా నిలిపేది వినూత్నమైన మరియు చూడగానే ఆకట్టుకునే ప్యాకేజింగ్. ఇది కస్టమర్లు మరియు వినియోగదారుల నుండి చక్కటి సమీక్షలను పొందింది... అని అన్నారు.

# మిలియన్ వినియోగదారులతో ఎస్రీ ఇండియా

## - ఎస్రీ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అగేంద్ర కుమార్

హైదరాబాద్, మేజర్ న్యూస్ : భారత్‌లో జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (జీఐఎస్) సాఫ్ట్‌వేర్, సొల్యూషన్స్‌లో అగ్రగామిగా ఉన్న ఎస్రీ ఇండియా ఒక మిలియన్ వినియోగదారులను చేరుకున్నట్లు ఎస్రీ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అగేంద్ర కుమార్ తెలిపారు. దేశవ్యాప్తంగా విభిన్న పరిశ్రమలలో విస్తరించి ఉన్న విస్తృత కస్టమర్ బేస్ విశ్వాసం, విధేయతకు నిదర్శనమన్నారు.

జియోస్పేషియల్ డేటా గైడ్‌లైన్స్ 2021 నుంచి.. ఎస్రీ ఇండియా భారతీయ సంస్థగా ఇప్పుడు ఆర్క్‌జీఐఎస్ లివింగ్ అట్లాస్ ఇండియన్ ఎడిషన్ ద్వారా 900 పైగా జియోస్పేషియల్ డేటాను అందిస్తుందని పేర్కొన్నారు. ఈ డేటా లేయర్‌లు ఇండో ఆర్క్‌జీఐఎస్ ద్వారా వినియోగదారులకు అందుబాటులో ఉంటాయన్నారు. ఇండో ఆర్క్‌జీఐఎస్ వివిధ సవాళ్లను పరిష్కరించడానికి 200 పైగా పరిష్కార ఉత్పత్తులను కూడా అందిస్తుందన్నారు. ఈ మైలురాయిని సాధించడంలో సహాయపడిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. భారత ప్రభుత్వ సంస్థలు, పరిశ్రమలు తమ రంగాలలో శ్రేష్టత సాధించేందుకు జియోస్పేషియల్ టెక్నాలజీల సామర్థ్యాన్ని విస్తృతంగా యూజ్ చేస్తున్నాయనడానికి ఈ వినియోగదారుల బేస్ ఒక నిదర్శనమన్నారు. 2021, 2022లో భారత ప్రభుత్వం ప్రకటించిన




అనుకూల విధానాలు ఎంతగానో ఉపయోగపడ్డాయని తెలిపారు. జియోస్పేషియల్ కమ్యూనిటీతో నిరంతరం పని చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. జీఐఎస్ వర్క్‌ఫ్లోల ద్వారా తమ పనిలో సమయం, వ్యయ ఆప్టిమైజేషన్ సాధించడంలో సహాయపడనున్నట్లు పేర్కొన్నారు. ఈ పొదుపు భారతదేశ ఆర్థిక వృద్ధిని సానుకూలంగా ప్రభావితం చేస్తుందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఎస్రీ తన వార్షిక ఆదాయంలో 30 శాతం రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్‌లో మళ్లీ పెట్టుబడి పెడుతుందని తెలిపారు.

# కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలని గడపగడపకు ప్రచారం చేసిన జిల్లా గణేష్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు కొరకు ఇంటింటి ప్రచారంలో భాగంగా స్థానిక శాసనసభ్యులు గాంధీ ఆదేశాలతో డివిజన్ మాజీ అధ్యక్షుడు జిల్లా గణేష్ గడపగడపకు ఎన్నికల ప్రజలు నిర్వహించారు. ఆల్విన్ కాలనీ ఫేస్2, ఆదిత్య నగర్, రాఘవేంద్ర కాలనీ, సాయి నగర్ వెస్ట్, కాలనీలో ప్రచారంలో సంబంధిత కాలనీ అధ్యక్షులు కృష్ణ రావు, కట్ట శ్రీను, రాజేష్ చంద్ర, కాశీనాథ్ యాదవ్ చిన్నూల శ్రీను తదితరులతో కలిసి డివిజన్ మాజీ అధ్యక్షులు జిల్లా గణేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణకు సాధ్యం కాని హామీలతో ప్రభుత్వం ఏర్పరిచినప్పటికీ స్థానికంగా ప్రజల మనసును దోచుకోలేకపోయింది అని అన్నారు. దీనికి కారణం తీవ్ర త్రాగునీటి సమస్య కరెంటు సమస్య పారిశుద్ధ్య కార్మికుల లోపం కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లో తులం బంగారం ప్రతి మహిళకు 2500 భృతి ప్యాసింజర్ ఆటో ఉన్నవారికి 12000 చేయూత నిరుద్యోగుల 4000 భృతి , రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్తు 500 రూపాయల సబ్సిడీ గ్యాస్ ఇలాంటి కీలకమైన హామీలను మూడు నెలల్లో ఇస్తానని మాట ఇచ్చి అవి నెరవేర్చడంలో విఫలమైందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే పార్లమెంటు ఎలక్షన్లో ప్రజల తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్లో కొంతమంది నాయకులు మభ్యపెట్టి ప్రలోభాలకు గురిచేసి కాంగ్రెస్ ప్రభుత్వం టిఆర్ఎస్ నాయకుల కాంగ్రెస్ లో చేసుకోవడం జరుగుతుంది కానీ క్షేత్రస్థాయిలో ప్రజలు కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ విధేయులుగా ఉంటూ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీ ఇవ్వబోతున్నారని వారన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు ప్రచారంలో భాగంగా పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఓటర్లకు రాపిడో ఉచిత బైక్ టాక్సీ, ఆటో మరియు క్యాబ్ సేవలు




హైదరాబాద్ మేజర్ న్యూస్ : దేశం యొక్క ప్రజాస్వామ్య స్ఫూర్తిని పటిష్టం చేయాలనే దృఢ సంకల్పంతో, భారతదేశపు అగ్రగామి ప్రయాణ యాప్ రాపిడో, సవారీబాధ్యత కార్యక్రమం ప్రారంభించడంతో జాతీయ విధిలో కీలక పాత్ర పోషించాలని భావిస్తోంది. తెలంగాణ ప్రధాన ఎన్నికల కార్యాలయం సహకారంతో, భారత సార్వత్రిక ఎన్నికలు - 2024 సందర్భంగా పౌర స్పృహ కలిగించటం ద్వారా ఛాంపియన్‌గా నిలవటానికి రాపిడో బయలుదేరింది. ఈ చారిత్రాత్మక ప్రయత్నంలో భాగంగా, రాపిడో హైదరాబాద్ అంతటా ఓటర్లకు ఉచిత బైక్ టాక్సీ, ఆటో మరియు క్యాబ్ రైడ్‌లను అందజేస్తామని హామీ ఇవ్వటంతో పాటుగా హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం మరియు వరంగల్ వంటి ప్రధాన నగరాలలో 13 మే, 2024న ఈ సేవలను ఉచితంగా అందించనున్నట్టు వెల్లడించింది. అంతేకాకుండా, అతిపెద్ద ప్రజాస్వామ్య పండుగలో ఓటు వేయడానికి ప్రజలను మరింత ప్రోత్సహించడానికి రాపిడో ఇప్పుడు తెలంగాణ ప్రధాన ఎన్నికల కార్యాలయంతో చేతులు కలువుతోంది. ఆ మేరకు హైదరాబాదులోని లాల్ బహదూర్ శాస్త్రి (ఎల్‌బి) స్టేడియంలో ఓటరుపై అవగాహన కల్పించేందుకు రాపిడో కార్యక్రమాన్ని నిర్వహించగా, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ పాల్గొన్నారు. ఎన్నికల రోజున, ఓటర్లు ఓట్ నౌ కోడ్‌ని ఉపయోగించి రాపిడో యాప్‌లో ఉచిత రైడ్‌లను పొందవచ్చు . ఎన్నికల రోజున ఉచిత రైడ్‌లను అందించడానికి 100 కంటే ఎక్కువ నగరాల్లో 10 లక్షల మంది కెప్టెన్‌లను మోహరించారు.

తెలంగాణ ప్రధాన ఎన్నికల కార్యాలయంతో రాపిడో భాగస్వామ్యం మెరుగైన సమాజం కోసం సానుకూల మార్పును తీసుకొచ్చే బ్రాండ్‌గా దాని నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ఈ సందర్భంగా రాపిడో సహ వ్యవస్థాపకుడు పవన్ గుంటుపల్లి మాట్లాడుతూ, హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్‌లోని ప్రతి ఓటరు 2024 భారత సార్వత్రిక ఎన్నికలలో తమ ఓటు వేయడం ద్వారా తమ పౌర కర్తవ్యాన్ని విజయవంతంగా నెరవేర్చేలా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. హైదరాబాదులోని ఓటర్లు ఎన్నికల ప్రక్రియలో పాల్గొనేలా చూడటం కోసం మా వద్ద ఉన్న వనరులు అన్ని వినియోగిస్తున్నాము. దివ్యాంగులు మరియు సీనియర్ సిటిజన్ ఓటర్లు కు ఉచిత ఆటో మరియు క్యాబ్ రైడ్‌లను విస్తరింపజేయడం ద్వారా వారి ప్రజాస్వామిక హక్కును సరిగా వినియోగించుకునేలా తోడ్పడుతున్నాము. సమ్మిళిత మరియు సామాజిక బాధ్యత పట్ల మా నిబద్ధతను మేము రెట్టింపు చేస్తున్నామన్నారు. తెలంగాణ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వికాస్ రాజ్ మాట్లాడుతూ 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలో ఓటర్లకు ఉచిత రైడ్‌లను అందించడానికి రాపిడో చేపట్టిన కార్యక్రమం ఓటరు భాగస్వామ్యాన్ని మరియు యాక్సెసిబిలిటీని ప్రోత్సహించే దిశగా ప్రశంసనీయమైన చర్య. ఓటర్లకు, ప్రత్యేకించి దివ్యాంగులు, సీనియర్ సిటిజన్‌లకు ఉచిత ప్రయాణాన్ని అందించడం ద్వారా, రాపిడో మరింతగా చేరికను సులభతరం చేస్తుంది . అర్హత కలిగిన ప్రతి పౌరుడు వారి ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకోగలరనే భరోసా అందిస్తుంది. అని అన్నారు.



చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి సమక్షంలో ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ ఉద్యమ యువ నాయకుడు జి. ప్రదీప్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎంపీ రంజిత్ రెడ్డి ఆయనకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో నరేందర్ రెడ్డి, దొడ్ల రామకృష్ణ గౌడ్, అనిల్ రెడ్డి, ప్రేమ్ చంద్ రెడ్డి, సతీష్, పృథ్వి, ప్రభు, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## సౌదీ అరేబియాలో హజ్ ఏర్పాట్లను పరిశీలించిన విదేశాంగ మంత్రిత్వ శాఖ కార్యదర్శి ముక్తేశ్ పరదేశి





హైదరాబాద్, మేజర్‌న్యూస్: రాబోయే హజ్ యాత్రకు ముందు భారతీయ యాత్రికుల ఏర్పాట్లను సమగ్రంగా పర్యవేక్షించడానికి, సమీక్షించడానికి విదేశాంగ మంత్రిత్వ శాఖ కార్యదర్శి ముక్తేష్ పరదేశి సౌదీ అరేబియా పర్యటనలో ఉన్నారు. పరదేశి ఆదివారం జెడ్డా హజ్ టెర్మినల్‌ను సందర్శించారు. భారతీయ యాత్రికుల రాక, నిష్క్రమణకు సంబంధించిన సౌకర్యాలను పరిశీలించారు. ఈమేరకు శనివారం మదీనా వెళ్లి హజ్ ఏర్పాట్లను పరిశీలించారు. తన యాత్ర చివరి విడతగా సోమవారం రియాద్ చేరుకున్నారు. ఆయన పర్యటన సందర్భంగా మదీనా విమానాశ్రయంతో పాటు యాత్రికుల వసతి, ఇండియన్ హజ్ మిషన్ కార్యాలయాన్ని సందర్శించారు. భారతీయ హజ్ యాత్రికుల వసతి ఏర్పాట్లను సమీక్షించడానికి కార్యదర్శి మదీనాలోని మర్కజియా, యాత్రికుల డిస్పెన్సరీని కూడా సందర్శించారు. ఈ సమయంలో, భారత హైకమిషనర్, డాక్టర్ సుహైల్ అజాజ్ ఖాన్, కాన్సుల్ జనరల్ మహ్మద్ షాహిద్ ఆలం కూడా ఆయన వెంట ఉన్నారు.రియాద్‌లోని భారత హైకమిషన్ సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లో ఇలా వ్రాశాడు, హజ్ ప్రిపరేషన్ల సమీక్షలో భాగంగా, ముక్తేష్ పరదేశి, సెక్రటరీ ఈరోజు జెడ్డా హజ్ టెర్మినల్‌ను సందర్శించి, రాకను క్రమబద్ధీకరించడానికి విమానాశ్రయ అధికారులు ఇతర సంబంధిత ఏజెన్సీలతో సంభాషించారు. రాబోయే హజ్‌లో భారతీయ యాత్రికుల నిష్క్రమణ. సెక్రటరీ పరదేశి నేతృత్వంలోని భారత ప్రతినిధి బృందం మదీనాలోని పలు ముఖ్యమైన ప్రదేశాలను సందర్శించింది. ఉహుద్ పర్వతంలోని హోలీ ప్రవక్త మసీదు చుట్టూ, ఖుబా మసీదుకు సమీపంలోని అనేక ప్రదేశాలలో సన్నాహాలను ఆయన సమీక్షించారు. ఇవన్నీ ఉమ్రా, హజ్ యాత్రల సమయంలో పెద్ద సంఖ్యలో భారతీయ యాత్రికులు బస చేసే ప్రదేశాలు. సౌదీ అరేబియాలోని ముఖ్య ప్రదేశాలకు కార్యదర్శి చేసిన ఈ సందర్శన తన యాత్రికులకు, ప్రత్యేకించి మొదటిసారి సందర్శకులకు అతుకులు లేని అనుభవాన్ని అందించడంలో భారతదేశం యొక్క నిబద్ధతను నొక్కి చెబుతుంది.

## ఘనంగా కొలన్ హన్మంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఎంసి ప్రెసిడెంట్ కొలన్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఉదయం నిజాంపేట్ బస్ స్టాప్ దగ్గర ఉన్న అభయాంజనేయ స్వామి దేవాలయం వద్ద కొలన్ హన్మంత్ రెడ్డిని శాలువాలతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం క్రేన్ సహాయంతో భారీ గజమాలతో సత్కరించి, పూలు చల్లి తమ అభిమానాన్ని చాటు కున్నారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి కార్యాలయంలో కేక్ కటింగ్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ డివిజన్ల అధ్యక్షులు, కార్యకర్తలు, కొలన్ హన్మంత్ రెడ్డి, కే. ఎస్.ఆర్ అభి మా నులు, ప్రజలు భారీ ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## ధూంధాం

రాంనగర్‌లో బీఆర్ఎస్ ప్రచారంలో కళాకారుల ఆటాపాట 'ధూంధాం' విశేషంగా అలరించింది. –ముషీరాబాద్,మేజర్‌న్యూస్

## హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి అసదుద్దీన్ ఓవైసికి మద్ధతుగా ఫ్లోర్ లీడర్ అక్బరుద్దీన్ ఓవైసీ ఎన్నికల ప్రచారం



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం మజ్లీస్ పార్టీ అభ్యర్థి అసదుద్దీన్ ఓవైసీకి మద్ధతుగా పార్టీ ఫ్లోర్ లీడర్ అక్బరుద్దీన్ ఓవైసీ సోమవారం ప్రత్యేకంగా కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్‌తోకల్సి నియోజకవర్గంలోని గోల్కొండలోని బాలహిస్సార్, బడాబజార్, ఛోటా బజార్,మజీద్ ఈ కౌసర్,ధన్‌కోట,ఫతే దర్వాజా తదితర బస్తీల్లో పాదయాత్రచేసి ఎన్నికల ప్రచారం నిర్వహించి,ఓటర్లనుకల్సి వచ్చే ఎన్నికల్లో పతంగ్ గుర్తుకే ఓటువేసి మజ్లీస్ పార్టీ అభ్యర్థి అసదుద్దీన్ ఓవైసీని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన అభ్యర్థించారు.

## బెల్ట్ షాప్ నిర్వాహకులకు రిమాండ్

ఎర్రగడ్డ, మేజర్‌న్యూస్:బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలో గత కొద్ది నెలలుగా బెల్ట్ షాపులపై పోలీసులు ఉక్కు పాదం మోపుతున్నారు. ఆదివారం పోలీస్ స్టేషన్ పరిధిలోని వినాయక్ రావు నగర్ లో బెల్ట్ షాపు నిర్వహిస్తున్న శ్రీరాములు, మరియా వారు నిర్వహిస్తున్న బెల్ట్ షాపు నుండి పెద్ద మొత్తంలో మద్యం సీజ్ చేసి వారిని బోరబండ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ వీర శేఖర్ మాట్లాడుతూ బెల్ట్ షాపులు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## అభిమానుల మధ్య కోలాహలంగా కొలను హన్మంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజికవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జూబ్లిహిల్స్ లోని వారి నివాసంలో సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్, కార్పొరేటర్లు చిట్ల దివాకర్, సురేష్ రెడ్డి, గంగెయ్యేల శ్రీనివాస్ యాదవ్, కో ఆప్షన్ సభ్యుడు తలారి వీరేష్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్, ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, నాగరాజ్ యాదవ్, తులసి అశోక్, తలారి సాయి ముదిరాజ్, మధుసూదన్ రెడ్డి, ఉదయ్, పరమేష్, వర్మ, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని, పుష్పగుచ్చాలు అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## కవి 'జనువాడ' కు సత్కారం

### వజ్రభారతి-కవులకు సత్కారం



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : కళాసూర్య కల్చరల్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు అనుముల ప్రభాకరాచారి ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో పాటల ప్రోగ్రాం వీనుల విందుగా జరిగింది. 18పుస్తకాల రచయిత డాక్టర్ జనువాడ రామస్వామి ని ఘనంగా సత్కరించారు. జనువాడ సాహితీకృషిని అభినందించారు. వజ్రభారత అభినందన సత్కారం –శీర్షికన అక్షర సేవ చేస్తున్న సాహితీవేత్తలను, జర్నలిస్టులను ఈ సందర్భంగా సత్కరించి అభినంద పత్రాలు ప్రదానం చేసారు తెలంగాణభాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ డా.మామిడి హరిక్రిష్ణ, దూరదర్శన్ ఢిల్లీ మాజీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ అనంత పద్మనాభరావు,ఏ.శ్రీకర్(అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్, తెలంగాణ) అతిథులుగా హాజరయ్యారు.

# కాంగ్రెస్‌తోనే ప్రజలకు మేలు

- ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించడమే మా ప్రథమ లక్ష్యం
- కొప్పిశెట్టి దినేష్ కుమార్
- ఇంటింటి ప్రచారంలో భాగంగా అర్హులకు
- కాంగ్రెస్ గ్యారెంటీ కార్డులు అందజేసిన నాయకులు



కే.పి.హెచ్.బి. కాలనీ, మేజర్ న్యూస్: గడపగడపకు ప్రచారంలో భాగంగా కేపిహెచ్బి డివిజన్ 114 ఎం ఐ జి ప్లాట్స్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓటర్లను ఆకర్షించే విధంగా ప్రచార కార్యక్రమంలో ముందుకు వెళ్తున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి గ్యారెంటీ కార్డులు అందజేసి కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను వివరించి పట్నం సునీత మహేందర్ రెడ్డి గారిని గెలిపించాల్సిందిగా ఓటర్లను అభ్యర్థించారు. ఓటర్లకు భరోసాగా స్థానిక నాయకులే కాకుండా కూకట్పల్లి నియోజకవర్గ ఇన్చార్జి బండి రమేష్ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఎల్లప్పుడూ అండగా ఉంటారని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కె.పి.హెచ్.బి డివిజన్ ఇంచార్జ్ టిపిసిసి సెక్రెటరీ గాలి బాలాజీ, కంటెస్టెంట్ కార్పొరేటర్ గంధం రాజు, కొప్పిశెట్టి దినేష్ కుమార్, సంధ్య, వనజ, గంధం మల్లి, పి ఆర్ నాయుడు, సుబ్బు, రాజేష్, వీణ, సరోజ, దుర్గా, రేణుక, శోభ తదితరులు పాల్గొన్నారు.

## నేడే హోటల్ సెంట్రల్ కోర్ట్‌లో బీసీ జర్నలిస్టుల సమావేశం

### విజయవంతం చేయాలి సీనియర్ జర్నలిస్ట్ శిలివేరి శ్రీశైలం



లకిడికావూల్,మేజర్ న్యూస్: బీసీ జర్నలిస్టుల సమావేశం మంగళవారం నిర్వహించబడునని సీనియర్ జర్నలిస్ట్ సిలివేరి శిల్వేరి శ్రీశైలం ఓ ప్రకటనలో తెలిపారు. లకిడికపూల్ సెంట్రల్ కోర్ట్ హోటల్ లో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు సమావేశం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి ఓబీసీ సెల్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ కే లక్ష్మణ్ హాజరవుతారని తెలిపారు. సమాజాన్ని ప్రభావితం చేసే మేధావి వర్గమైన జర్నలిస్ట్ లు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ పరిస్థితులను అధిగమించడానికి జర్నలిస్టుల సమస్యలపై చర్చించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉన్నటువంటి పరిస్థితుల్లో సమాజంలో బీసీ జర్నలిస్టుల పాత్ర, జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చేందుకు ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి బీసీ జర్నలిస్టులు హాజరై జయప్రదం చేయాలని సిల్వేరి శ్రీశైలం కోరారు.

## దేశ సమగ్రతకు ముప్పు తెచ్చే బిజెపి మళ్లీ గెలవద్దు

★సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య.



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : మతాన్ని రాజకీయ ప్రయోజనం కోసం వాడు తున్నారు, దేశ సమగ్రతకు ముప్పు తెచ్చే బిజెపి మళ్లీ గెలవద్దు అని సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య అన్నారు. సోమవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టి యు డబ్ల్యూ జె) ఆధ్వర్యంలో జరిగిన మీట్ ప్రెస్ కార్యక్రమానికి సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు పాల్గొన్నారు. టి యు డబ్ల్యూ జె రాష్ట్ర అధ్యక్షులు విరహత్ హాలి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. మోడీ మళ్ళీ అధికారంలోకి వస్తే దేశంలో ఇవే చివరి ఎన్నికలు అన్నారు. రాజ్యాంగం ఉండదని, మనుస్మృతి ఆధారంగానే పాలన జరుగుతుందని ప్రకటించారు. బిజెపికి రాజ్యాంగం బతికి ఉండటం ఇష్టం లేదు. రాజ్యాంగాన్ని ధ్వంసం చేసి, రిజర్వేషన్లను ఎత్తివేసే కుట్రలకు బిజెపి తెరలేపిందని ధ్వజమెత్తారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని దేశ ప్రజలందరూ కాపాడుకోవాలని అన్నారు. రెండో దఫా అధికారంలోకి వచ్చిన తర్వాత మోడీ అడ్డు అదుపు లేకుండా మాట్లాడుతున్నాడని చెప్పారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రౌడీ మూకలు బరితెగించి మహిళల వెంట పడుతున్నారని గుర్తు చేశారు. వీరు దేశభక్తి, సంస్కారం గురించి మాట్లాడటం.. దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంటుంది. ఆధునిక ప్రపంచంలో ప్రజల సమస్యలు పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుంది. కనుక ప్రజలు బిజెపికి ఓటు వేయొద్దని పిలుపునిచ్చారు. భువనగిరి స్థానంలో సిపిఐ పోటీ చేస్తుందని, మిగిలిన 17 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని స్పష్టం చేశారు.